RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 16 పేజీలు: 08 సోమవారం 30 జూన్ 2025

## జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట



ప్రజా గొంతుక డెస్క్ రథయాత్ర తొక్కిసలాట తర్వాత ఒడిశా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. మోహన్ మాఝీ ప్రభుత్వం పూరి జిల్లా కలెక్టర్, ఎస్పీని బదిలీ చేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు డీసీపీ విష్ణు పాటి, కమాండెంట్ అజయ్ పాధిని సస్పెండ్ చేశారు.దీంతో పాటు, తొక్కిసలాటలో మరణించిన భక్తుల కుటుంబాలకు ముఖ్యమంత్రి కార్యాలయం రూ.25 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించింది. అభివృద్ధి కమిషనర్ పర్యవేక్షణలో ముఖ్యమంత్రి వివరణాత్మక పరిపాలనా విచారణకు ఆదేశించారు. కొత్త జిల్లా కలెక్టర్‌గా చంచల్ రాణా నియమితులయ్యారు. కొత్త ఎస్పీగా పినాక్ మిశ్రా బాధ్యతలు స్వీకరించారు.

## రైతుల అకౌంట్లలోకి రూ.20 వేలు..

### గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు

ప్రజా గొంతుక డెస్క్ అన్నదాతా-సుఖీభవ పథకం కింద రైతులకు రూ.20 వేలు అందించే కార్యక్రమంపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే నెల కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ డబ్బులు జమ చేస్తుంది.అదే రోజున ఏపీ ప్రభుత్వం కూడా అన్నదాతా సుఖీభవ పథకం డబ్బులు జమ చేస్తుందని ప్రకటించారు. కేంద్రం మూడు విడతల్లో అందించే సమయంలో మన పథకం డబ్బులు కూడా అందిస్తాం. ప్రతి రైతుకు రూ.20 వేలు అందించేలా చర్యలు తీసుకుంటాం..అని సీఎం చంద్రబాబు టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో స్పష్టం చేశారు.



## పెరుగుతున్న గోదావరి నీటిమట్టం



ప్రజా గొంతుక డెస్క్ ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు ఉప నదులు, కొండవాగుల వరద గోదావరిలో కలిసి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది.అదనంగా వస్తున్న జలాలను పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే 48 గేట్లు, స్పిల్‌వేలో 6 స్లూయిజ్ గేట్ల నుంచి దిగువకు విడిచిపెడుతున్నారు. 28,879 క్యూసెక్కుల జలాలను విడుదల చేసినట్టు అధికారులు ఆదివారం తెలిపారు. స్పిల్‌వే ఎగువన 26.090 మీటర్లు, దిగువన 17.290 మీటర్లు, ఎగువ, దిగువ కాపర్ డ్యాంల మధ్య 15,320 మీటర్ల నీటిమట్టం నమోదైంది.

## కమలం కొత్త సారథి రాంచందర్‌రావు..?

ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు ఎన్నిక దాదాపు ఖరారైంది. పార్టీ విధేయుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందిన ఆయనకే సంఘ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు మద్దతు ప్రకటించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పార్టీ సైద్ధాంతిక నేపథ్యం పట్ల సంపూర్ణ అవగాహన ఉన్నవారికే అధ్యక్ష పీఠం కట్టబెట్టడం సముచితమన్న అభిప్రాయాన్ని వారు జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో, రాంచందర్ వైపు పార్టీ నాయకత్వం మొగ్గు చూపినట్లు సమాచారం. మంగళవారం ఆయన పేరును అధికారికంగా ప్రకటించనున్నారు. మరోవైపు, పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ పేరు కూడా తుది జాబితాలో ఉంది. బీసీ ఎంపీనే కొత్త అధ్యక్షుడు అవుతారన్న ప్రచారం ఒకవైపు సాగుతుండగా, మరోవైపు జాతీయ స్థాయి సమీకరణాల నేపథ్యంలో ఇతర సామాజిక వర్గానికి అధ్యక్ష కిరీటం దక్కవచ్చన్న ప్రచారం కూడా ఉంది.




## 90 డిగ్రీల వంతెన..

### ఏడుగురు ఇంజినీర్లపై వేటు



ప్రజా గొంతుక డెస్క్ మధ్యప్రదేశ్‌లో ఇటీవల నిర్మించిన ఓ రైల్వే వంతెన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ వంతెన 90 డిగ్రీల మలుపుతో నిర్మించడమే అందుకు కారణం.ఇలాంటి డిజైన్‌లను రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం తాజాగా ఏడుగురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటు విధించింది. మరో విశ్రాంత చీఫ్ ఇంజినీర్‌పై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది.

## నక్సల్స్ రహిత దేశంగా మారుస్తాం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణను నక్సల్స్‌కు అడ్డాగా చేయొద్దని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్ రైతు సమ్మేళనం, జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవ సభలో అమిత్ షా పాల్గొని మాట్లాడారుతాము 2026 మార్చ్ 30లోగా నక్సల్స్ ను పూర్తిగా నిర్మూలిస్తామని అమిత్ షా తెలిపారు.




## నాంపల్లి నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లు

ప్రజా గొంతుక డెస్క్ ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు వెల్లడించింది.ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని రైళ్లను నడిపించనున్నట్లు పేర్కొంది. ఈ ప్రత్యేక రైళ్లు జులై 2 నుంచి 25వ తేదీ వరకు రాకపోకలు సాగిస్తాయని తెలిపింది. హైదరాబాద్-కన్యాకుమారి (07230) రైలు జులై 2 నుంచి 23 వరకు నాలుగు ట్రిప్పులు నడుస్తుందని.. ప్రతి బుధవారం సాయంత్రం 5.20 గంటలకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 30 జూన్ 2025

# పార్టీలకతీతంగా అభివృద్ధికి పాలకులు

## భాగస్వాములు కావాలి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ముఖ్యమంత్రికి ప్రజా సంక్షేమం కన్నా రాజకీయం ముఖ్యమా? ఘాటుగా ప్రశ్న.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం,జూన్ 29:(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్‌లోని గ్రీన్ రిచ్ కాలనీలో పర్యటించిన మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ,ఒక కాలనీ ప్రగతిశీలంగా ఎదగాలంటే తగిన ప్రణాళిక అవసరం.అదే విధంగా రాష్ట్ర అభివృద్ధికీ వ్యూహాత్మక దృష్టి కీలకం.కానీ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రణాళిక అనే మాటే లేదు.అనిశ్చితి,ఇష్టానుసార పాలన పెరిగిపోతోంది అని విమర్శించారు.ఇందిరమ్మ ఇల్లు పథకం కేవలం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వాడబడుతోందని ఆరోపించిన మాజీ మంత్రి,అధికారులు అధికారికంగా కాకుండా రాజకీయ నేతల ఆదేశాల మేరకు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చేసింది.ఇది ప్రజాస్వామ్యానికి హానికరం.సీఎంఆర్ఫ్ నిధులు,సంక్షేమ పథకాలు అన్నీ పార్టీ అనుకూలంగా కాకుండా అందరికీ అందేలా ఉండాలి అంటూ ఘాటుగా సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.అనంతరం కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానికుల ఆహ్వానంతో అల్పాహారంలో పాల్గొన్న ఎమ్మెల్యేని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.మీ సహకారం వల్లే కాలనీలో అభివృద్ధి సాధ్యమైందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుర్ణకంటి అర్జున్,పెద్దబావి ఆనంద్ రెడ్డి,లిక్కి కృష్ణారెడ్డి,బోయపల్లి శేఖర్ రెడ్డి,పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ రాజ్,కాలనీ అసోసియేషన్ సభ్యులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి

## ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మరియు శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ విశేషాలను దేశ ప్రజలతో పంచుకున్నారు...ప్రపంచ దేశాల్లో యోగా ప్రదర్శనలు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ గిరిజన బిడ్డలు స్వయం సహాయక బృందంగా ఏర్పడి చిరుధాన్యాలతో బిస్కెట్లు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని...వీరి విజయం దేశంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మా రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాలా సందీప్, రేసు నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి సత్తా చాటాలి.

మర్రిగూడ మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య:

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ సత్తా చాటి గ్రామ గ్రామాన టిడిపి పార్టీ జెండా ఎగరేయాలని పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు పత్రిక విలేకరులతో మర్రిగూడ మండల టిడిపి కార్యంలో మాట్లాడుతూ టిడిపి పార్టీ నిర్మాణం పార్టీ విధి విధానాల గురించి కార్యకర్తలతో బోధించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ స్థానిక సమస్యలపై నిరంతరం అధ్యయనం చేసి ప్రతి కార్యకర్త సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఆందోళన పోరాటాలతో పాల్గొనని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా కల్వకుంట్ల కవితమ్మ చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత నీకు లేదు కావున లిక్కర్ స్కాం , తివారి జైలుకు వెళ్లి వచ్చిన ఘనత నీది,బతుకమ్మ చీరలు అమ్ముకున్న వ్యక్తివి నీవు టిడిపి పార్టీ విమర్శించే హక్కులు మీ కుటుంబానికి లేదు నారా చంద్రబాబు నాయుడు దగ్గర నేర్చుకున్న గుణపాఠం చంద్రబాబునువిమర్శిస్తే మీ యొక్క ఇండ్లను ముట్టడిస్తామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నారా చంద్రబాబు నాయుడు టిడిపి పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్న కాలంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. తెలంగాణలో టిడిపి పార్టీ లేని లోటు ప్రతి గ్రామాల్లో ప్రతి మండలాల్లో ప్రతి జిల్లాలలో గ్రామపంచాయతీ లో కనిపిస్తుందని ఎక్కడ అభివృద్ధి పనులు జరగలేదని గుర్తు చేశారు మళ్లీ టిడిపి పార్టీ 2029లో ప్రభుత్వం చేయడం కాయం,తెలంగాణ రాబోయే స్థానిక ఎలక్షన్ లో టిడిపి సత్తా చాటి చూపిస్తుందని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, ఉపాధ్యక్షులు గొల్లపూడి చిన్న, మర్రిగూడ మండలం గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాములు, వంగాల %అ%సత్యనారాయణ రెడ్డి, లెంకలపల్లిగ్రామ శాఖ అధ్యక్షులువరికుప్పల శ్రీనివాస్ ,అంజయ్య, సత్తయ్య, వీరమల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంతయ్య ఆశయాలను కొనసాగిస్తాం

సిపిఎం జిల్లా నాయకులు ఎల్. దేశ్యనాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :-

కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అంతయ్య 33వ వర్ధంతిని సింగారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ్యనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.దేశ్యనాయక్ మాట్లాడుతూ, “సింగారం గ్రామంలో ఎర్రజెండా ఎగిరినప్పుడే అంతయ్యకు నిజమైన నివాళి అర్పించినవాళ్లమవుతాం. ఆయన ఆశయాల కోసం పాటుపడతాం. కష్టజీవులు, కార్మికులు, పేదలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుంది,” అని పేర్కొన్నారు.అంతయ్య నిజాయితీ, నిరాడంబరత, నిస్వార్థతతో పార్టీ ఎదుగుదల కోసం పనిచేశారన్నారు. “అవధులేని ఆశయాలతో పనిచేసిన అంతయ్యను తుపాకీతో చంపినవారు, వ్యక్తిని చంపగలిగారు కానీ, ఆయన ఆశయాలను చంపలేరు” అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఆ ఆశయాల మార్గంలో నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ స్థాయిలో పెరుగుతున్న అసమానతలు, మతవిద్వేషాలు, నిరుద్యోగాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడంపై కూడా దేశ్యనాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని కాలరాసే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. “ఇలాంటి దశలో ప్రజల్లో చైతన్యం కలిగించి ఉద్యమాలు చేపట్టడంలో కమ్యూనిస్టు పార్టీ ముందుండాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకర్ నాయక్, నిర్మల, శివకుమార్, పర్వతాలూ, మండల కార్యదర్శి సైదులు, గ్రామ కార్యదర్శి అక్కయ్య, తదితరులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# బిఆఎస్ నాయకులు మాట్లాడే అర్హత లేదు.

రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి అశోక్ హెచ్చరిక.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురించి మాట్లాడి నైతిక హక్కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు టిడిపి గురించి మాట్లాడే హక్కు లేదని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి అశోక్ , రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకటేష్ అన్నారు. ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హైదరాబాదు ఐటీ కి పునాదులు వేసిన ప్రపంచ దేశాల హైదరాబాద్ వైపు చూసేటట్లు చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు కెఘనత దక్కుతుందని వారు తెలిపారు .లిక్కర్ స్కాం లో కవిత జైలుకు వెళ్లి వచ్చిందని కోరారు .ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని వారు పేర్కొన్నారు కేసీఆర్ టిడిపిలోనే రాజకీయం నేర్చుకున్నాడు అన్న విషయాన్ని కవిత మర్చిపోవద్దన్నారు .రాష్ట్రవ్యాప్తంగా బీ ఆర్ఎస్ హాయంలో జరిగిన అవినీతిని ఎండగడతామన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడును విమర్శించే హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి గూడప రాఘవ్ ,కోలాన్ వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి రాములు, ఆరోగ్యం ,సైదులు ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# దౌర్జన్యాలతో మీడియాను కట్టడి చేయలేరు, ఇది పిరికి పందల చర్య

గోసుకొండ వెంకటేష్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ తెలుగుదేశం పార్టీ .(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గంలో గోస్కొండ వెంకటేష్ మాట్లాడుతూ,

హైదరాబాదులోని మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై జరిగిన గుండాల, రౌడీల దాడిని తీవ్రంగా తెలుగుదేశం పార్టీ తరఫున ఖండిస్తున్నాం. ఇది హేయమైన చర్య. ఇలా జరగడం దురదృష్టకరం. మహా న్యూస్ సిబ్బందికి తెలుగుదేశం పార్టీ తరఫున సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. ప్రజాస్వామ్యంలో దాడులకు, దౌర్జన్యాలకు తావులేదు. ప్రజలు, సమాజం ఇలాంటి దాడులను ఆమోదించదు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిదీ. మహా న్యూస్ కార్యాలయం పై దాడులు చేసి భయానికి వాతావరణాన్ని సృష్టించడం పిరికి పందల చర్యగా భావిస్తున్నాం. దౌర్జన్యాలతో మీడియాను కట్టడి చేయలేరు. దాడి చేసిన గుండాలు, రౌడీలు ఏ పార్టీకి చెందిన వారైనా వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఈ దాడి వెనుక ఎంతటి వారు ఉన్నా తక్షణమే అదుపులోకి తీసుకొని విచారించి కఠినంగా శిక్షించాలని కోరడమైనది.




# మహా న్యూస్ ఛానల్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన అచ్చంపేట ఐఎన్టీయూసీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

హైదరాబాద్‌లోని మహా న్యూస్ ఛానల్ హెడ్‌క్వార్టర్స్‌పై టీఆర్ఎస్ గుండాలు దాడి చేసిన ఘటనను అచ్చంపేట ఐఎన్టీయూసీ తాలూకా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా తాలూకా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు మహబూబ్ అలీ మీడియాతో మాట్లాడుతూ, “పత్రికా స్వేచ్ఛను అణిచివేసే ప్రయత్నంగా ఈ దాడిని చూడాలి. టీఆర్ఎస్ కార్యకర్తలు, గుండాలు జరిపిన ఈ దాడి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం” అని తెలిపారు. “దాడిలో పాల్గొన్న వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి. ఇటువంటి చర్యలు చట్టపరమైన తీర్పులు లేకపోతే పునరావృతమవుతాయి” అని ఆయన హెచ్చరించారు. ఈ దాడిని ఖండిస్తూ టౌన్ అధ్యక్షుడు గౌస్ పాషా, మండల ఉపాధ్యక్షులు మౌలానా, ఉస్మాన్, వెంకటేష్, రాములు, రఘు, శ్రీరాం నాయక్, మహేష్, రాజు, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సోమవారం 30
జూన్ 2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## జై కేసారం పాల సంఘం చైర్మన్ గా డిల్లీ శేఖర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో ఆదివారం మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా జై కేసారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఢిల్లీ శేఖర్ రెడ్డి పాల సంఘం చైర్మన్ గా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన డైరెక్టర్లుగా జోగు లక్ష్మయ్య కాసోజు రఘుపతి చారిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జీండ్రు చంద్రారెడ్డి, బొడ్డు జంగా రెడ్డి కోర్పూరి శంకరయ్య జీండ్రు హంసమ్మ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ కాంగ్రెస్ సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీ అధ్యక్షునిగా.. పుంజల.వినయ్ కుమార్

కిసాన్ కాంగ్రెస్ మహేశ్వర్ మండల్ అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్
వినయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ కాంగ్రెస్ సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ పూంజల వినయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కిసాన్ కాంగ్రెస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గోల్లూరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్, బుదుగు రాఘవేందర్,రవీందర్ నాయక్,క్రిష్ణ పాల్గొన్నారు.



## రుద్రవీర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

చిన్నారి రుద్రవీర్ ఆరోగ్యాలతో ఉంటూ తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం లోని వై.ఎన్.ఆర్ గార్డెన్ ప్రాంగణంలో జరిగిన రాఘవేందర్ రెడ్డి కుమారుడు రుద్రవీర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి , బాబును ఆశీర్వదించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ%ొ% “ఈ చిన్నారి రుద్రవీర్ ఆరోగ్యంగా, ఆనందంగా పెరిగి తన తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలి” అని ఆకాంక్షించారు. ఈ వేడుకలో శంషాబాద్ మండలానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

సూరంశెట్టి కిషోర్ ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే భారత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవ మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో మధిర మండలం లోని చిలుకూరు, మాటూరుపేట మాటూరు గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు లు మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీజి ని ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అంకితం ఇచ్చిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాలు భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తూ సమాజాన్ని కులమతాలుగా వర్గీకరిస్తూ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న తరుణంలో ఇటువంటి వినాశనకరమైన విధానాలు అవలంబిస్తున్న నాయకులు ఈ దేశానికి అవసరం లేదని, రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకొని మన భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకే కాకుండా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టి కులమత తారతమ్యాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభివృద్ధి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తూ న్నారని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణరెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు చిరువేరు బుచ్చిరామయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ తల్లపురెడ్డి కృష్ణారెడ్డి ఎటికల కృష్ణారావు న్యాయవాది నెల్లూరి రవి, సీనియర్ నాయకులు మాదాల రామారావు నాగిరెడ్డి మాదాల రాంబాబు కోలా శంకర్రావు, ధనిశెట్టి భాస్కర్ పుట్టా పుల్లారావు, కోలా శ్రీను విజయలక్ష్మి మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## “మన్ కి బాత్” కార్యక్రమాన్ని అమ్రాబాద్ బీజేపీ సభ్యులు విరివిగా వీక్షించారు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నరేంద్రమోదీ ప్రజలతో నేరుగా మాట్లాడే “మన్ కి బాత్” కార్యక్రమం 260వ ఎపిసోడ్‌ను అమ్రాబాద్ మండలంలోని బూత్ నెంబర్ 260 వద్ద బీజేపీ అమ్రాబాద్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బూతు సభ్యులు ఆసక్తిగా వీక్షించారు. ప్రముఖ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న “మన్ కి బాత్” దేశ ప్రజల్లో జాతీయతాభావాన్ని, సేవా భావాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహదం చేస్తున్నదని ప్రశంసించారు. ప్రజల అభిప్రాయాలను వినేందుకు ప్రధాని ఈ కార్యక్రమాన్ని వేదికగా ఉపయోగించుకోవడం ఒక ప్రజాస్వామ్య పట్ల నిబద్ధతకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, జిల్లా నాయకులు గోలి రాజు, నోముల చంద్రయ్య గౌడ్, నోముల శంకర్ గౌడ్, సాయి, డీజే వాళ్ళాయి రాజు, జబ్బు కృష్ణ యాదవ్, నోముల లక్ష్మీనారాయణ గౌడ్, నక్క అరవింద్ యాదవ్, నోముల నితీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## చేర్యాల పట్టణ కేంద్రంలో జులై 1న డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మద్దూరు మండలం // ప్రజాగొంతుక ప్రతినిధి // (ఏలూరి, బాలకృష్ణ)
జులై 1న డాక్టర్స్ డే సందర్భంగా,

చేర్యాల పట్టణ కేంద్రంలో అక్షర హాస్పిటల్ గాంధీ చౌరస్తా దగ్గర కడవెరుగు రోడ్డు మార్గాన డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీసులకు, జర్నలిస్టులకు, మున్సిపాల్ సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు గుండెకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు చేర్యాల పట్టణ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు,ఈ సందర్భంగా శనివారం రోజున అక్షయ హాస్పిటల్ దగ్గర ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ,ఈ యొక్క శిబిరం అనేది యశోద హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నిర్వహించబడుతుందన్నారు,అనుభవజ్ఞులైన గుండె వైద్య నిపుణుల చేత స్థానిక అక్షర హాస్పిటల్ లో నిర్వహించబడే ఉచిత వైద్య శిబిరాన్ని పోలీస్ డిపార్ట్మెంట్ వారు, మరియు జర్నలిస్టులు, న్యాయవాదులు, మరియు మున్సిపాలిటీ సిబ్బంది వారు అదేవిధంగా వారి కుటుంబ సభ్యులు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు,ప్రజల సామాజిక శ్రేయస్సు లక్ష్యంగా పెట్టుకొని సి.డి.ఎ పనిచేస్తుందని తెలియజేశారు,రాబోయే రోజుల్లో ప్రజల యొక్క మరియు ప్రజా సంఘాల మద్దతుతో ఉచిత క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో సిడిఎ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రఘునందన్ రానా,ఉపాధ్యక్షుడు ఏడేల్లి సంతోష్ కుమార్, మరియు డాక్టర్లు ప్రణీత్, శివ, అనంత కుమార్, దయానంద్, బాలకిషన్, శ్రీ వాత్సవ్, తదితరులు పాల్గొన్నారు.





## మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్డ్రైనేజీపైఅవగాహనసదస్సు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర క్యాంపు కార్యాలయంలో మధిర పట్టణంలో చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూ జి డి) ప్రాజెక్టుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మరియు అమ్మ ఫౌండేషన్ అధినేత్రి శ్రీమతి మల్లు నందిని విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి చెందిన పట్టణాలకు శుభ్రత, పారిశుద్ధ్యం మరియు సమగ్ర మౌలిక సదుపాయాలు కీలకం. మధిర పట్టణాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుంది” అని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఉద్దేశమని పేర్కొన్నారు. సదస్సులో మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ విభాగం నిపుణులు పాల్గొని డ్రైనేజీ ప్రాజెక్టు రూపకల్పన అమలు విధానాలు ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై వివరంగా వివరించారు. అవసరమైన సమయంలో ప్రజలు సహకరించి ఈ ప్రాజెక్టును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు యువత మహిళా సంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## తెలంగాణ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

పట్టణ అధ్యక్షులుగా కంచి వెంకన్న ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 29)సూర్యాపేట

బీ తెలంగాణ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట పట్టణ కమిటీ ని ఆదివారం సూర్యాపేట పట్టణంలో తెలంగాణ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం పట్టణ అధ్యక్షులుగా కంచి వెంకన్న , పట్టణ ఉపాధ్యక్షులుగా మారపంగు వెంకటేశ్వర్లు, నిమ్మల లింగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఇటుకల సైదులు, సంయుక్త కార్యదర్శిగా మీసాల గురుమూర్తి పట్టణ కోశాధికారిగా చెలిమల నాగులు, పట్టణ సహాయ కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి పట్టణ కార్యవర్గ సభ్యులుగా మందుల వెంకన్న, మరియు తుంగతుర్తి జనార్దనా చారి, ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కళింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి ఉపేందర్, గౌరవ సలహాదారు జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, రాజశేఖర్ జిల్లా కోశాధికారి బాలకృష్ణ, సహాయ కార్యదర్శి కట్టంగూరు లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యవర్గ సభ్యులు రాపర్తి నాగరాజు,గాజుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 30 జూన్ 2025

# ఐక్య జర్నలిస్ట్ ల ఆధ్వర్యంలో సూర్యాపేటలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

మీడియా కార్యాలయాలపై దాడి హేయమైన చర్య జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై బేషరతుగా శిక్షించాలి మీడియా స్వేచ్ఛను హరిస్తున్న రాజకీయ పార్టీలు సూర్యాపేట ఐక్య జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్,(జూన్ 29)సూర్యాపేట:



తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన మీడియా సంస్థలపై దాడి చేయడం అనేది హేయమైన చర్యని సూర్యాపేట ఐక్య జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాత్మ గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో ధర్నా చేసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేసే మీడియా సంస్థలు, జర్నలిస్టులు నిక్కచ్చిగా పనిచేస్తున్నాయని, ఒకవేళ వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా వార్తలు ప్రచురిస్తే ప్రచురించిన సంస్థలపై చర్యలు తీసుకోవచ్చని, చట్టబద్ధంగా చట్టాలు ఉన్నాయి కానీ, ఒకరినొకరు దాడి చేసుకుని, భయభ్రాంతులకు గురి చేస్తే తెలుగు రాష్ట్రాలలోని జర్నలిస్టులో ఊరుకోరని హెచ్చరించారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం, జర్నలిస్టులపై దాడి చేసిన వారిని ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి వెంటనే శిక్షించే విధంగా ప్రభుత్వాలు చట్టాలు తేవాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా ఫోర్త్ ఎస్టేట్ గా ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టులు క్రియాశీలకమైన పాత్ర పోషిస్తూ విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సాధనలో జర్నలిస్టు పాత్ర మరువలేనిదని అలాంటి జర్నలిస్టుల ఉద్యమ నేపథ్యాన్ని విస్మరించే విధంగా అక్కసు ఎళ్లగక్కి మీడియా సంస్థలను, జర్నలిస్టుల హక్కులను కాల రాస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే యూనియన్లకు అతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఐతగాని రాంబాబు గౌడ్, బంటు కృష్ణ, గుణగంటి సురేష్ గౌడ్, తల్లాడ చందన్ బుక్క రాంబాబు, శ్రీనివాస్ నాయుడు, మోత్కూరి మధు, దేవరశెట్టి వేణు మాధవ్,ఎరుకల సైదులు గౌడ్, ఉయ్యాల నరసయ్య గౌడ్, వేల్పుల ప్రవీణ్ కుమార్, నందిపాటి సైదులు, మహా న్యూస్ సురేందర్, దుర్గం బాలు, తండు వెంకటేష్ గౌడ్, రాచకొండ రామచంద్ర రాజు, అహ్మద్ పాషా, సతీష్ కుమార్, తదితరులు.




# మన్ కీ బాత్కార్యక్రమాన్ని ప్రతిభూత్లో ప్రజలు ఉత్సాహంగా వీక్షించారు

బీజేపీ రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం ప్రతిభూత్లో ప్రజలు, బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంగా వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ, కార్యక్రమం ద్వారా ప్రధాని అనేక ముఖ్యమైన అంశాలను దేశ ప్రజలతో పంచుకున్నారని తెలిపారు. మోదీ ప్రసంగంలో ప్రధానంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం, తీర్థయాత్రలు, జాతీయ ఏకతా, సామాజిక భద్రతా పథకాలు వంటి అంశాలపై దృష్టి పెట్టారు. యోగా ఇప్పుడు ప్రజల దైనందిన జీవితాల్లో భాగమైందని, సైన్యం, దివ్యాంగులు, నావికాదళాలు వంటి విభాగాలు కూడా యోగా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించాయని మోదీ పేర్కొన్నారు.ప్రపంచం "ఒక భూమి %–% ఒక ఆరోగ్యం" అనే నినాదంతో ముందుకు సాగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అమర్నాథ్, కైలాస యాత్రలు భక్తి భావంతో ఎంతో మంది భాగస్వామ్యం అవుతుండగా, జగన్నాథ్ రథయాత్రలో దేశం నలుమూలల నుంచి మాత్రమే కాకుండా, విదేశాల నుంచి కూడా లక్షల మంది భక్తులు పాల్గొన్నారని ప్రధాని తెలిపారు.దేశవ్యాప్తంగా సుమారు 95 కోట్ల మంది ఏదో ఒక సామాజిక భద్రతా పథకానికి లబ్ధిదారులుగా ఉన్నారని చెప్పారు. "ఏక్ భారత్ %–% శ్రేష్ఠ భారత్" అనే భావన ప్రజల్లో బలపడుతోందని, దీనివల్ల దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. 101 బూత్ కేంద్రం వద్ద నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమంలో పోల శ్రీనివాసులు, శివ, విజయ్, కార్తీక్, హనుమాన్, చంద్రకళ, జయరాం, భాగ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# గోశాలకు పశుగ్రాసం అందజేత

ప్రజా గొంతుక కథనానికి స్పందించిన దాతలు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 29 :

మెదక్ జిల్లా శివంపేట మండలం, దొంతి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి గోశాల గోవులు గోస చూడలేక గ్రాసము లేదని ప్రజా గొంతుక పత్రికలో ప్రచురణ ద్వారా తెలుసుకొని వనముల నరేష్ మరియు వనముల ఓంకార్ నర్సాపూర్ వాస్తవ్యులు వారి తండ్రిగారైనటువంటి వనముల దొంతి రాములు గారి జ్ఞాపకార్థం మన గోమాతల గురించి 100 మోపుల గ్రాసం వాటికి ఇవ్వడం జరిగింది. కమిటీ సభ్యులు బజరంగి అంజి ద్వారా తెలుసుకొని గ్రాసము తెప్పించుకున్నందుకు గోశాల ఫౌండర్ శ్రీ సుబ్రహ్మణ్య శర్మ,వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, బజరంగి అంజి, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 29:

మెదక్ జిల్లా. శివంపేట మండలం సికింద్రాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు కరుణాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా 45 వేల రూపాయలు మంజూరయ్యాయి.మంజూరైన చెక్కును నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాటి సునీత లక్ష్మారెడ్డి నివాసం హైదరాబాద్ లో అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నాపూర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పెద్ద గొట్టుముక్కల గ్రామ తాజా మాజీ సర్పంచి శశికళ శ్రీశైలం యాదవ్, సింగరి శ్రీనివాస్ రెడ్డి, బోల్ల ఆంజనేయులు, రామచంద్రం పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితపై విరుచుకుపడ్డ.

ఘట్టుప్పల మండల టీడీపీ మండల అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య .
(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):




మునుగోడు నియోజకవర్గ గట్టుపల్ మండల టిడిపి అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ నాయకురాలు కల్వకుంట్ల కవిత చంద్రబాబు నాయుడు గారిపై మాట్లాడే నైతిక హక్కు లిక్కర్ స్కామ్ దొంగ కవిత కు లేదు అన్నారు. టిఆర్ఎస్ పోయి బి ఆర్ ఎస్ మార్చుకున్న పార్టీల ఘనత మీది. కెసిఆర్ కేటీఆర్,స్కాములు స్కీములుదోచుకోవడం. తప్ప మీరు తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమిలేదు. కవితగారు జైలుకుపోతే ప్రపంచ దేశాలలో వుండే తెలంగాణ ఆడపడుచులు సిగ్గుపడ్డారు. అది నీ చరిత్ర,ప్రపంచదేశాలలో పేరూపొందిన చరిత్ర చంద్రబాబు నాయుడుగారిది. చంద్రబాబు నాయుడు గారి గురించి మాట్లాడే అర్హత మీ కుటుంబానికి లేదన్నారు. ఈ సమావేశం లో మండల కార్యదర్శి ఎండిపాషా, మండలాఉపాధ్యక్షులు పెట్టిగాలా అంజయ్య. గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ళ శ్రీకాంత్ ,మండల కోశాధికారి ఖమ్మం నర్సిమ్మా. దుబ్బాక యాదయ్య గారు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రథమ లక్ష్యం ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించడం :నెమలిఅనిల్కుమార్

ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ డివిజన్ నందు



ఈరోజు "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ లింగమయ్య నగర్ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించడం జరిగింది,కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి అలాగే ఇంటింటికి తిరిగి ఇప్పటి వరకు అమలు అయిన ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయో లేదో అని ఆరా తీయడం జరిగింది .అలాగే పథకాలు అందని వారికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి అన్న సహకారం తో ప్రతీ ఇంటికి ఆరు గారంటీలు అందేలా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ %పీూ%.ముజీబ్ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి %ు%.శ్రీకాంత్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి %ు%.శ్రీనివాస్,మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ ,పంజాల శ్రీనివాస్ ,కోయలకొండ రాజేష్ ,మల్లు,%ఖ%.శివ ,మల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్కు గారు,వెంకట్ గారు,%వీ%.రఘు ,సాయి గారు,%చీ%.సూరజ్ ,భరత్ పాల్గొన్నారు.

# పార్థివదేహానికి పూలమాల వేసిసంతాపం తెలియ చేసిన జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 29



నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలోని నాయనవానికుంట స్టేజ్ ప్రసాద్ వైన్స్ మెయిన్ రోడ్డు పై నిన్న జరిగిన గోర రోడ్డు ప్రమాదంలో మరణించిన మేకల శంకర్ అనే వ్యక్తి మృతి చెందడంతో పార్థివ దేహానికి పూలమాల వేసి సంతాపం తెలియా చేసిన జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి శనివారం మధ్యాహ్నం బైక్ పై రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్ ఢీ కొట్టింది. తలకు బలమైన గాయం తగలడంతో మృతి చెందారు.శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కరణల నిమిత్తం 5,000 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, అనిల్,సైదులు,పవన్, అన్వేష్,శివ,అఖిల్, కోటయ్య,ప్రశాంత్, గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడుతున్న వ్యక్తికి దిహ శుద్ధి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, న్యూస్ 29:




మెదక్ జిల్లా. శివంపేట మండలం, మద్దుంపూర్ గ్రామానికి చెందిన గొల్ల ప్రశాంత్ వ్యక్తి,అదే గ్రామానికి చెందిన కనుకనీ వరమ్మ, రామచంద్రం లా సింగిల్ ఫేస్ మోటర్లను దొంగలించడం జరిగింది. బాధితులు శివంపేట పోలీస్ స్టేషన్ కు వచ్చి సమాచారం ఇవ్వగా గొల్ల ప్రశాంతను పోలీసులు పట్టుకొని రెండు సింగల్ ఫేస్ మోటార్లను రికవరీ చేయడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జర్నలిస్టు పేరుతో బ్లాక్మెయిలింగ్ దందాలకు పాల్పడుతున్న ఆ వ్యక్తితో జర జాగ్రత్త

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




అధికారులు కూడా చూసి చూడనట్లు ఉండటంవల్ల ఇతని  ఇతని అరాచకాలకు హద్దు ఆపు లేకుండా పోయింది(సమాజం మేల్కొలుపు కొరకు మాత్రమే)మల్లన్న టీం పేరుతో అరాచకాలుఇది మల్లన్న టీం కావాలని చేపిస్తుందా లేక ఇతగాడు స్థానిక టిఆర్ఎస్ సీపీఎం నాయకులతో లోపాయికారి ఒప్పందం చేసుకొని ఈ పనులు చేస్తున్నాడాఈ మధ్య జరిగిన కొన్ని యదార్థ సంఘటనలు మీ ముందు ఉంచుతున్నాము గత రెండు రోజుల క్రితం తోర్లపాడు కు చెందిన నిరుపేద మహిళా భూమి కోల్పోయిన బాధితురాలిని కలిసి మరొకటి జర్నలిస్టుతో కలసి ఈ పొలాన్ని నేను ఇప్పిస్తా ఇప్పించినందుకు 5 లక్షల రూపాయలు ఖర్చవుతుంది కాస్ట్లీ లాయర్ ని పెడతాం ఎవడి వల్ల కాదు మా వల్లే అవుతుంది ఈ విషయం ఎవరికీ చెప్పొద్దు. చెప్తే నీ పని జరగదు అని మాట్లాడుతుండగా ఆ మార్గంలో పోలీస్ కానిస్టేబుల్ వేరే ఫిర్యాదు నిమిత్తం విచారణ కు అటుగా వస్తుండటం చూసి పారిపోయిన నకిలీ  మల్లన్న టీం విలేకర్లుమల్లన్న  ఓ వ్యక్తి ఈమధ్య టీవీ లోగోని పట్టుకొని అధికారుల దగ్గరికి వెళ్లి బెదిరింపులకు పాల్పడుతున్న వైనం నక్కలగరుబు పంచాయతీలో పెండింగ్లో ఉన్న గత టిఆర్ఎస్ పాలన కాలం నాటి ఆనాటి ప్రజా ప్రతినిధి బిల్లును చేయాలంటూ సంబంధిత అధికారులను జర్నలిజం పేరుతో బెదిరింపులకు తెరలేపటం ఏదైనా ఉంటే నేను చూసుకుంటా అంటూ హామీలు మీనవోలు అభిరుచి రెస్టారెంట్ లో మత్తుగా తాగి ఫుల్లుగా బిర్యానీ లాగించి తనకు సంబంధించిన ఓ వ్యక్తిని వెంటపెట్టుకొని బెదిరిస్తూ మీకు రెస్టారెంట్లో పర్మిషన్ ఉందా నీకు పర్మిషన్ ఎవరిచ్చారు నేను జర్నలిస్టును నేను మీకు డబ్బులు ఎందుకు కట్టాలి అంటూ బెదిరించి వారి దగ్గర అదనంగా డబ్బులు లాగే ప్రయత్నం చేయగా సంబంధిత యజమాని ఎరుపాలెం ఎస్సై కి కి ఫోన్ చేసి విషయం చెప్పగా పోలీస్ స్టేషన్లో మల్లన్న టీం జర్నలిస్టును మక్కేలిరగ తన్నిన బుద్ధి మారలేదు మీనఓలకు సంబంధించి డ్రాగన్ ఫ్రూట్ యజమాని పిల్లి బోస్ ను నేను జర్నలిస్టును నాకు డ్రాగన్ మొక్కలు ఉచితంగా ఇవ్వాలి ఇవ్వకపోతే నీ తోట ఎలా ఉంటుందో చూస్తా నీ అంత చూస్తా అంటూ బెదిరిస్తే సంబంధిత బోస్ ఎరుపాలెం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేయగా నాది తప్పైందని క్షమాపణలు చెప్పి తప్పించుకున్న నకిలీ జర్నలిస్ట్ మధిర మొగల్ రెస్టారెంట్లు పూల్లు గా లాగించి 2000 ఇవ్వకపోతే నీ గురించి న్యూస్ రాస్తా అంటూ బెదిరించి డబ్బులు గుంజిన ఆ నకిలీ  దిగజారిన జర్నలిస్ట్ అనే పత్తి రైతు ఈ జర్నలిస్టు యొక్క బొలెరో వాహనంలో గుంటూరుకు పత్తి తరలించి రెండు లక్షల రూపాయలు అమ్మితే నమ్మకంగా డబ్బులు చెల్లిస్తాడు అనుకుంటే ఆ రెండు లక్షల ఎగ్గొడితే సంబంధిత  మధిర పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇదిగో అదిగో కడతానని చెప్పి తరువాత నీ చేతనైనది చేసుకో నేను జర్నలిస్టును నా ఇంటికి వచ్చి డబ్బులు అడిగితే నీ మీద కేసు పెడతా మా ఆడవాళ్ళని ఇబ్బంది పెట్టావని నిన్ను బొక్కలో ఇరికిస్తా అని బెదిరించి ఇప్పటివరకు రూపాయి ఇవ్వకుండా ఎగ్గొట్టిన అతడి బాగోతం .తొండల గోపవరం పంచాయతీలో సంక్షేమ పథకాల కోసం కాంగ్రెస్ నాయకులు ఆడవాళ్లకు ఫోను చేయాలని లొంగ తీసుకుంటున్నారని ప్రచారం చేసి మహిళల యొక్క గౌరవాన్ని పరువును దిగజార్చి,స్త్రీల పట్ల గౌరవం లేని పనికిమాలిన,నకిలీ మల్లన్న టీమ్ జర్నలిస్టు ఈ జర్నలిస్టు వెనక ప్రతిపక్ష పార్టీకి చెందిన ఒక రాజకీయ నాయకుడు అండతోనే ఇటువంటివన్నీ చేపిస్తున్నారని ప్రజలందరికీ అనుమానం ఉంది. ఆ రామి'డు మరో ప్రబు దరుడుతో కలిసి దిగజారిన రాజకీయాలు చేస్తూ దిగజారిన వైనంపంచాయతీ పరిధిలో నాలాన్ని ఆక్రమించి నాలా మీద షట్టర్ కట్టి ఎస్సీ కాలనీలోకి వరద వెళ్లే విధంగా కందకాన్ని పూడ్చిన అతగాడి పార్టీకి చెందిన మరొక నాయకుడికి అండగా ఉంటూగ్రామపంచాయతీకి నష్టం జరిగే కార్యక్రమాలు ఈ నకిలీ జర్నలిస్టుకు కళ్ళకు కనపడినా కనపడనట్టే ఉంటూ బయట సమాజంలో మాత్రం నేను మల్లన టీం జర్నలిస్టును సమాజంలో జరిగే నేరాలు ఘోరాలు అన్నీ నేనే అరికెడతా అంటూ ఇతను చుట్టూ నేర ప్రవృత్తి ఏర్పాటు చేసుకున్న మహా ఘనుడు.ఈ విధంగా ఇలాంటివారు సమాజంలో బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తూ సమాజాన్ని నాశనం చేసే జర్నలిస్టుల వల్ల నిజంగా సమాజంలో ఉన్న లోపాలను ప్రతినిత్యం ప్రజలకు చేరవేస్తూ జాగ్రత్త పరుస్తున్న ఉత్తమ జర్నలిస్టులను కూడా నమ్మని పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ప్రియమైన మదిర నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టు మిత్రులకు విజ్ఞప్తి ఏమనగా దయచేసి ఇటువంటి వారిని ప్రోత్సహించకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ జర్నలిజం యొక్క ఔన్నత్యాన్ని కాపాడవలసిందిగా సగటు పౌరులుగా విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను.అలాగే అధికారులు కూడా ఇటువంటి వారి పట్ల కఠినంగా ఉంటూ ఇటువంటి బ్లాక్మెయిల్ విధానాలకు పడే పాల్పడే వారిపై చట్టపరమైన విధానాల ద్వారా నియంత్రించాలని కోరుకుంటున్నాము.

ఇట్లు
సమాజ శ్రేయస్సు కోరే పౌరులు.

# స్వేచ్ఛపై దాడిని ఖండిస్తున్నాం

జూన్ 8న జిల్లా స్థాయి మహాసభను విజయవంతం చేద్దాం టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడి అమానుషమని, భావ ప్రకటన స్వేచ్ఛను అణచివేయాలనే కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నామని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం నాడు అచ్చంపేట పట్టణంలో టీయూడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షుడు రేసోజు సాయిబాబు ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, “వార్తా సంస్థల కథనాలపై రౌడీయిజం చేసి కార్యాలయంపై దాడులు చేయడం చాలా దురదృష్టకరం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి,” అని డిమాండ్ చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగ ప్రబల హక్కు అని, దానిని అణచే ప్రయత్నాలు ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనని వ్యాఖ్యానించారు. విలేకరుల ఐక్యతతో సమస్యల సాధన సాధ్యమవుతుందని, నిబద్ధతతోనే సంఘ అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.”టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎప్పుడూ విలేకరుల సంక్షేమం కోసం నిలబడుతుంది. పాలకులకు తొత్తులుగా పనిచేసే బదులు, విలేకరుల హక్కుల సాధన కోసం అచ్చంపేట నుంచే పోరాటానికి శ్రీకారం చుట్టతాను,” అని మధు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గ్రామీణ విలేకరులకు అక్రిడేషన్ సాధించడంలో టీయూడబ్ల్యూజే పాత్రను గుర్తు చేశారు. ప్రెస్ క్లబ్బులు, యూనియన్లను బలహీనపరిచే ప్రయత్నాలను తిప్పికొట్టాలని, జర్నలిస్టుల సమస్యలపై అవసరమైతే పెద్దఎత్తున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. జూన్ 8న జరగబోయే జిల్లా నాలుగవ మహాసభను అన్ని డివిజన్ల విలేకరులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశ ప్రారంభంలో విలేకరుల స్వేచ్ఛకు మృతికి నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నాగర్ కర్నూల్ సుదర్శన్ రెడ్డి, కో-కన్వీనర్ ఎం. రాములు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల శ్యాంసుందర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్ణయ, డివిజన్ కార్యదర్శి కొండపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# మరాఠా సామ్రాజ్య స్థాపకుడు

చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

మద్దూరు మండలం // ప్రజాగొంతుక ప్రతినిది // ( ఏలూరి, బాలకృష్ణ )

సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం జాలపల్లి గ్రామంలో ఈరోజు తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ ఆధ్వర్యంలో, బహుజన వీరుడు, హైందవ ధర్మ పరిరక్షణ కంకణ బద్దుడైన ఛత్రపతి శివాజీ  మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరలక్ష్మి సాగర్ మాట్లాడుతూ,ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని త్వరలో తీసుకు వచ్చి,ప్రతిష్టించిన తర్వాత అంగరంగ వైభవంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు.భవిష్యత్తులో చేయబోయే ఇట్టి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ఈ ఉత్సవాన్ని వారి ఆశీస్సులు సహకారాలతో విజయవంతం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు మహదేవభట్ల రాంప్రసాద్ శర్మ, గిరి కరుణ తిరుపతి యాదవ్, బూర గంగాధర్, ఉపాధ్యాయులు నాగులపల్లి రాములు, విశ్వహిందూ పరిషత్ నాయకులు తుపాకుల శేఖర్ ముదిరాజ్, గ్రామస్తులు యువత తదితరులు పాల్గొన్నారు.




# జిల్లావ్యాయామ ఉపాధ్యాయుల సంఘంలోనాగులవంచవాసులు.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

చింతకాని మండలం నాగులవంచ గ్రామం నుండి ఖమ్మం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ట్రెజరర్ గా ఎన్నికైన గోనె సైదేశ్వర్ రావుకి  ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన షేక్ నాగులు మీరా కి గ్రామ వ్యాయామ ఉపాధ్యాయులురిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,  గ్రామస్తులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపినారు.



# కాసాల గ్రామంలో బీజేపీ రచ్చ బండ

ప్రజా గొంతుక: హత్నూర నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలనలో దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశాడని ఒ బి సి  మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగా రి రమేష్ గౌడ్ అన్నారు. మండలంలోని కా సాల గ్రామంలో ఆదివారం నాడు నిర్వహించిన రచ్చ బండ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 11సంవత్సరాల పరిపాలనలో నరేంద్ర మోడీ సారథ్యంలో విద్య,వైద్యం,మరియు రక్షణ రంగంలో ప్రపంచంలోనే అగ్ర గమిగా నిలిపారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రధాన మంత్రి ఆ వాస్ యోజన నుండి 3లక్షల రూపాయలు నిధులు ఇస్తున్నట్లు కాసా ల గ్రామంలో ప్రజలకు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో  బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నాగ ప్రభు గౌడ్,ఉపాధ్యక్షుడు ప్రభాకర్,బూతు అధ్యక్షుడు అశోక్,అరుణ్ గౌడ్,కృష్ణ,శరత్ రెడ్డి, భరత్,అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు భవనం పై నుండి జారిపడి మృతి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 29:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,శభాష్ పల్లి గ్రామానికి, నార్సింగ్ గ్రామస్తుడు కండ్లకోయ ఆనంద్ శనివారం రోజున మేస్త్రీ పని చేయడానికి వచ్చి భవనం పై పనిచేసే క్రమంలో పైనుండి జారి కింద పడడంతో గాయాల పాలయ్యాడు. వెంటనే అక్కడి నుండి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి, ఆ తరువాత మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్తామని చికిత్స పొందుతూ, ఆదివారం మధ్యాహ్నం 1గంట సమయంలో చనిపోయాడని, ఆనంద్ తండ్రి కొడుకు మరణం పై ఎలాంటి అనుమానం లేదని ప్రమాదవశాత్తు కిందపడి గాయాల పాలయి మరణించడం జరిగిందని, శివంపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 30 జూన్ 2025



## అనారోగ్య సమస్యలు అరికట్టాలి అంటే ప్రకృతి వ్యవసాయం చేయాలి రైతులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

గ్రామ నవనిర్మాణ సమితి "%+చీచీూ ఖఎఖ%" ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా "మన ఇంటి మందం మన పంట" అనే సంకల్పంతో రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతిలో లభించే సహజ వనరులతో వ్యవసాయం చేయాలని ఆలోచనతో కోరపల్లి గ్రామంలో ఆదివారం రోజున ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు కోఆర్డినేటర్ పోతరవేన కుమారస్వామి గారి ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు ఎలాంటి రసాయన మందులు వాడకుండా దేశి ఆవు యొక్క పేడ,మూత్రం తో ఏ విధంగా వ్యవసాయం చేయాలో వివరించడం జరిగింది. ప్రస్తుతం రైతులు అధికంగా రసాయన ఎరువులు వాడడం వలన భూసారం తగ్గడం మరియు రసాయనాలు ఎక్కువగా వాడిని ఆహారం తీసుకోవడం వలన అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు మనం ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు చెప్పడం జరిగింది ఇందులో భాగంగా రైతులు ముందుకు రావడం జరిగింది వారు ఎలాంటి రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరపల్లి ఫీల్డ్ స్టాఫ్ తాటికంటి శ్రీనివాస్ మరియు ప్రకృతి వ్యవసాయం చేయటానికి ముందుకు వచ్చిన రైతులు పాల్గొనడం జరిగింది.



## రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య కు ఘన నివాళులర్పించిన శిష్యులు.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి / రాజు యాదవ్

కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ గత వారం రోజుల క్రితం మరణించగా ఆదివారం తన ప్రియ శిష్యులు ఘన నివాళులు అర్పించి, తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కొండపాక శంకరయ్య నాటి కరీంనగర్ జిల్లా ఎలుకతుర్తి మండలం గోపాలపురం గ్రామంలో ఉద్యోగరీత్యా సుమారు 12 సంవత్సరాల పాటు పని చేసి ఆ పాఠశాలలో విద్యనభ్యసించిన నిరుపేద బిడ్డలను కుల, మతాలకతీతంగా గొప్పగా ఎదగాలని,ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయి ఎదిగే విధంగా శిక్షణ ఇస్తూ ఎందరో జీవితాలలో వెలుగులు నింపి మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన వ్యాయామ ఉపాధ్యాయుడే కాకుండా ప్రధానోపాధ్యాయులుగా వివిధ ప్రాంతాలలో విశేషమైన సేవలను అందించి ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను క్రీడారంగంలో జాతీయ అంతర్జాతీయ పోటీలలో విజేతలుగా నిలిపిన ఘనత ఆయనదని పేర్కొన్నారు, చదువుతో పాటు, క్రమ శిక్షణ తో కూడిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారందరూ ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వై సరస్వతి, కే. తిరుమల, ఎస్ శ్యామ్ సుందర్, కే. శ్రీనివాస్, కే. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

గ్రీన్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ ముప్పారపు నరేందర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్ ప్రజా గొంతుక న్యూస్,( జూన్ 29) సూర్యాపేట:



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ ముప్పారపు నరేందర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్, దశరథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి, ఇంటింటికి తిరిగి గుడ్డ సంచులు పంపిణీ చేశారు. భావితరాలకు మంచి వాతావరణం అందించటంతో పాటు ప్రస్తుత వాతావరణం కాలుష్యం నివారణతో పాటు,వర్షాలు పడి పాడిపంటలతో సమాజాభివృద్ధికి తోడ్పాటు అవుతుందన్నారు. ప్రతి మనిషి సుమారు 7 నుంచి 8 మొక్కలు నాటితే వారికి జీవితాంతం సరిపోయే ప్రాణవాయువు లభిస్తుందన్నారు. దశరథ మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎస్ వి వి ప్రసాద్ సహకారంతో ప్రధాన కార్యదర్శి కొరిపల్లి సురేష్ కుమార్ ఉషారాణి దంపతులు గుడ్డ సంచులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో రామచందర్ రావు, తిరుమల నగర్ అధ్యక్షుడు బండి పాపిరెడ్డి, రాము యాదవ్, జలేందర్, మల్లయ్య, యాదయ్య, వెంకటరెడ్డి, గోపిరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, బిక్షం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,శంకర్, రాజశేఖర్, గ్రీన్ క్లబ్ ఉపాధ్యక్షుడు బొలిశెట్టి మధు, కోశాధికారి ఉప్పల శ్రవణ్, మిర్యాల వెంకటేశ్వర్లు, తల్లాడ రామచంద్రయ్య, సోమా సురేష్, కొక్కుల సంపత్, రావిరాల సురేందర్, గుండా కిరణ్, అనంతుల సువర్ణ లక్ష్మీ, ముప్పారపు విజయలక్ష్మీ, డా. శిరీష, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన వాకిటి అనంతరెడ్డి

వలిగొండ జూన్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల పరిధిలోని అరూర్.గ్రామంలో అనారోగ్య కారణాల వలన బోళ్ల శేఖర్ మృతి చెందడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆదివారం ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కొణితాల కరుణాకర్ బాలరాజు రెబను.సత్తయ్య దామెర అంజయ్య దినకల మల్లేష్ మద్రి ముత్యాలు రెబ్బాస్ నరసింహ అర్జున్ దొంతి కృష్ణయ్య మద్రి నాగరాజు సిద్దయ్య నిమ్మల రామచంద్రన్ బోల నరసింహ లింగస్వామి ఉదేశ్ కృష్ణ వేముల ఎట్టయ్య కసరబోయిన మహేష్ వెంకటేష్ అంజయ్య చిలకమద్రి శ్రీనివాస్ నరేష్ ఐలపాక స్వామి పందిరి సంపత్ ఆకుల మచ్చగిరి బొలుగుల రాజు తదితరులు పాల్గొన్నారు

## సినీ తారల ఫోన్లు ఎందుకుట్యాప్‌చేశారు.?

బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి దుమారం రేపుతోంది. సినీ తారల ఫోన్లను ట్యాప్ చేయడంపై బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ గట్టిగా స్పందించారు. నాయకుల ఫోన్లతో పాటు వారి కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై మాజీ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లకు తెలియకుండా జరిగే అవకాశమే లేదని ఆయన పేర్కొన్నారు. ట్యాపింగ్ వ్యవహారంపై కేసీఆర్ మౌనంగా ఉండడంపై ప్రశ్నలు ఎదురవుతున్నాయని విమర్శించారు."వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం మీడియా బాధ్యత. కానీ కొన్ని చానళ్లు ప్రభుత్వ పక్షపాతంతో పనిచేస్తున్నాయి. మాపై పలు వక్ర వార్తలు ప్రసారం చేసినా, మేమెప్పుడూ భౌతిక దాడులకు పాల్పడలేదు," అని రాంప్రసాద్ స్పష్టం చేశారు. ఇక మహాన్యూస్ చానల్‌పై జరిగిన దాడిని మంత్రి కేటీఆర్ సమర్థించడం, అల్లరి మూకలను రెచ్చగొట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "ఇది ప్రజాస్వామ్యానికి మచ్చుతునకగా మారుతుంది," అని ఆయన వ్యాఖ్యానించారు.

## యాదవుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

– జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస యాదవ్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



నేడు ఇందిరా పార్క్ ధర్నాచౌక్ దగ్గర జరిగే యాదవుల ఆత్మగౌరవ సభ"ను జయప్రదం చేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.ఆదివారం తమ పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ.. దేశంలో, రాష్ట్రంలో బీసీల్లోనే అత్యధిక జనాభా కలిగిన యాదవులకు మంత్రి పదవి, నామినేట్ పోస్టులు కేటాయించకపోవడం తీవ్ర అవమానకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో త్యాగం చేసిన యాదవులకు న్యాయమైన వాటా దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు.ఇంత అన్యాయం జరుగుతుంటే యాదవులు మౌనంగా ఉండటం బానిసలతో సమానమని అన్నారు. మన న్యాయమైన వాటా కోసం జూన్ 30న ఇందిరాపార్క్ దగ్గర జరిగే "యాదవుల ఆత్మగౌరవ సభ"ను పార్టీలు, సంఘాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ యాదవ గౌడ రెడ్డి సంఘాల శంకుస్థాపనలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేసినటువంటి అంబేద్కర్,యాదవ,గౌడ,రెడ్డి కుల సంఘాల భవన నిర్మాణ కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు మార్కెట్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ ఛైర్మన్ ఇంద్రసేనా రెడ్డి వరకాంతం జంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ మైసయ్య ఉపాధ్యక్షులు పీనింటి జంగారెడ్డి, ఊదరి రమేష్,ప్రధాన కార్యదర్శి బొంగు సాయి, కోషాధికారి బొమ్మ తిరుమల్ మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ, మాజీ సర్పంచ్ వర్కాల మహేందర్ గౌడ్,గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు రాసాల జంగయ్య, జక్క సుధాకర్ రెడ్డి,సురుగు శ్రీను,పన్నాల రాజు రెడ్డి,యూత్ అధ్యక్షులు డబ్బికార్ జ్ఞానేశ్వర్, సురుగు మల్లేష్,చీమర్ల లింగస్వామి,దోనూరి వెంకట్ రామ్ రెడ్డి సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి,దోనూరి జంగారెడ్డి,బొమ్మ పుల్లయ్య, ఏసూరి నరసింహా సురుకంటి రవీందర్ రెడ్డి ,వడ్డేపల్లి నరసింహ,శ్రీను, వరకాల గణేశ్ దెవిరెడ్డి ఉపేందర్ రెడ్డి,జక్క మల్లారెడ్డి,బొమ్మ రాములు,ఆధిములాం చంద్రయ్య,దేవరపల్లీ వెంకటేశం,కోయిగూర బాబు,బొమ్మ నర్సింహా, సూర్కంటి అనూప్ రెడ్డి, బొమ్మ సాలయ్య ,అధిమూల శ్రీను బొమ్మ అనిల్ కుంటి మల్లయ్య, మల్కాపురం లింగస్వామి,బొమ్మ కిష్టయ్య సుక్క యాదగిరి బొమ్మ సుమన్ ,పెంబల్ల యాదయ్య తదితర నాయకులు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు.కుల సంఘ భవనాలను మంజూరి చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కుల సంఘాల వారు కృతజ్ఞతలు తెలియస్తు హర్షం వ్యక్తం చేశారు.



## సరళ మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు


ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామ శివారు లోని రాచకొండ గుట్టలో వెలసిన సరళ మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు.ఆలయానికి చేరుకున్న రాజగోపాల్ రెడ్డి దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు.సరళ మైసమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన సతీమణి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి.

## సంపు మోటార్లు అపహరించిన యువకుడు

దసరా జాతీయ జెండాకు మూడు గంటల పాటు కట్టేసి దాడి

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 29:




మెదక్ జిల్లా.శివంపేట మండలం, సంపు మోటార్లను అపహరించి ఇంట్లో పెట్టుకున్న యువకున్ని గుర్తించిన బాధితులు గ్రామం మధ్యలో ఉన్న దసరా జాతీయ జెండాకు తాడుతో మూడు గంటలకు పైగా కట్టేసి ఉంచి కొట్టిన ఘటన శివ్వంపేట మండలం మగ్దుంపూర్ లో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేట మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన కనికని పరుషరాం, అతని బావమరిది అయిన రామ చంద్రం ఇళ్లలోని సంపుపై ఉన్న మోటార్లను శనివారం రాత్రి గుర్తు తెలియని దొంగ అపహరించాడు. వారికి అనుమానం వచ్చి గ్రామానికి చెందినకాశబోయిన ప్రశాంత్ అనే యువకుడి ఇంటిలో చూడగా రెండు మోటర్లు కనిపించాయి. దింతో గతంలో కూడా ఓ వృద్ధురాలి మెడలో గుండ్లు చోరీ చేసిన ప్రశాంతును పట్టుకొని గ్రామంలో దసరా రోజు ఎగురవేసిన జాతీయ జెండాకు ప్రశాంతును ఉదయం నుంచి సుమారు మూడు గంటలకు పైగా తాడుతో కట్టి బంధించారు. చేతులు కర్రలతో ప్రశాంతును చితకబాదారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్నారు. గాయాల గురైన ప్రశాంతును ఆసుపత్రికి తీసుకెళ్లాలని పోలీసులు సూచించారు. ప్రశాంత్ అపహరించిన రెండు మోటార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తన సంపులోని మోటారును, ఇంటి పక్కన ఉన్న రామచంద్రం మోటారును కూడా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఎత్తు వెళ్ళాడని బాధితురాలు కనుకనీ వరమ్మ ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితునడు గొల్ల ప్రశాంత్ కూడా గుర్తించి పట్టుకొని రెండు మోటార్లు స్వాధీనం చేశామన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్






కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ హాల్లో ఆదివారం కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. ముఖ్య సలహాదారులుగా మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ పూర్వ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్త, సలహాదారులుగా అమురు ఇంద్రసేనా గుప్త,రేగూరి ప్రవీణ్ గుప్త, ఈ కృష్ణమూర్తి గుప్త, యెర్రం శ్రీనివాస్ గుప్త తదితరులను నియమించుకున్నారు. అధ్యక్షులుగా వాస శ్రీనివాసులు గుప్త, కార్యదర్శిగా దారం ఇంద్రసేన గుప్త, కోశాధికారిగా సోమిశెట్టి పవన్ కుమార్ గుప్త, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తేరాల శ్రీనివాస్ గుప్త,పొలిటికల్ కమిటీ చైర్మన్ గా ఆకుల ప్రభాకర్ గుప్త ఉపాధ్యక్షులు,సహా కార్యదర్శులు,సహా కోశాధికారులు, కమిటీ సభ్యులు,యువజన విభాగం, సేవాదళ్ విభాగం అధ్యాత్మిక విభాగం, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పన్ కల్వ సుజాత గుప్త,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు చందా నాగభూషణం గుప్త, మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెల్దె రమేష్ గుప్త, ప్రధాన కార్యదర్శి బచ్చు నరేష్ గుప్త, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, కార్పొరేటర్లు రావుల శేషగిరి,జగన్,బీజేపీ నాయకులు శేఖర్ యాదవ్,జిల్లాలోని కొన్ని మండలాల అధ్యక్షులు జగద్గిరిగుట్ట,షాపూర్ నగర్,గాజులరామారం, సూరారం,చింతల్,సుచిత్ర, సుభాష్ నగర్ ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, సభ్యులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవాలనే సవాల్ చేసేలా విషపు రాతలు

ఆంధ్ర పత్రికలు, టీవీల టార్గెట్ బిఆర్ఎస్ కెసిఆర్ ఫ్యామిలీ తెలంగాణ ఉద్యమ మహిళ నాయకురాలు%ఐ% బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ లావణ్య జగన్ జర్నలిజం ముసుగులో కేటీఆర్ పైన మహా టీవీ అసత్య ప్రచారాన్ని మానుకోవాలి బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ లావణ్య జగన్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లో తెలంగాణ ఉద్యమ మహిళ నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ లావణ్య జగన్, మాట్లాడుతూ...-ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పైదురుద్దేశపూర్వకంగా అసత్య వార్తలు ప్రసారం చేసిన మహా టీవీ చానెల్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమ నాయకురాలుబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు లావణ్య జగన్ డిమాండ్ చేశారు.-కేటీఆర్పై జర్నలిజం ముసుగులో మహాటీవీ యాజమాన్యం వ్యక్తిగతంగా విషం చిమ్ముతుందడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు..-ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు కథనాలు మహాటీవీ వార్తలు ప్రసారం చేస్తున్నదని ఆరోపించారు..- ఒక మీడియాఛానల్,యూట్యూబ్ ఛానల్, నీచతి నీచమైన స్థాయికి దిగజారి, మా పార్టీ వర్కింగ్ప్రెసిడెంట్ కేటీఆర్ పై కుటుంబ సభ్యులపైనఅసభ్యకరమైన, వ్యక్తిగత దాడులను ప్రసారం చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతు రాజకీయ అజెండాను ముందుకు తీసుకుని వెలుతుందన్నారు..ఆరు గ్యారెంటీల అమలు, 420 హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు.

## రామకృష్ణాపూర్ మెడి లైఫ్ ఆధ్వర్యంలోజర్నలిస్ట్ మునీర్

# మెమోరియల్ ఉచిత వైద్య శిబిరం

ప్రజా ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్







రామకృష్ణాపూర్ పట్టణంలో ఆదివారం ఆర్కె సి ఓ ఏ క్లబ్ లో సీనియర్ జర్నలిస్టు మునీర్ మెమోరియల్ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినారు వార్డ్ మాజీ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరం కరీంనగర్ లో ని రెనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారు ఉచిత పరీక్షలు నిర్వహించి రోగులకి ఉచితంగా మందులు అందజేసినారు క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ఎస్సై రాజశేఖర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఒద్దాల శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ సందాని,గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ , మెడిలైఫ్ హాస్పిటల్ డాక్టర్ కుమార్ స్వామి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అబ్బాస్, మాజీ ఎంపిటిసీలు పుల్లూరు కళ్యాణ్, గోషు రాజం, మాజీ కౌన్సిలర్ పర్వత విజయ హాజరై రిబ్బన్ కట్ చేసి ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా మునీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వైద్య శిబిరంలో క్యాతనపల్లి మున్సిపల్ ఏరియాలోని ప్రజలు సుమారుగా 1050 వరకు వివిధ పరీక్షలు నిర్వహించుకొని, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుకున్నారు. ఈ క్యాంపులో రక్త పరీక్షలు, బిపి, ఈసీజీ, టుడి ఈకో పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్, చెస్ట్ ఫిజీషియన్, కార్డియాలజీ, న్యూరాలజీ, జనరల్ సర్జన్, ఈ ఎన్ టి, డెర్మటాలజీ, ఆర్తోపెడిక్, మొదలగు సూపర్ స్పెషాలిటీ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.



# పల్లాత్వరగా కోలుకోవాలి

శామీర్ పేట కట్ట మైసమ్మ అమ్మ వారిని దర్శించుకున్న ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దూరు మండలం // ప్రజాగొంతుక ప్రతినిధి // ( ఏలూరి, బాలకృష్ణ )

ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండలాల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడిగ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో,శామీర్ పేట కట్ట మైసమ్మ అమ్మ వారిని దర్శించుకున్న మద్దూరు దూల్మిట్ట మండలాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మా అభిమాన నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని, త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రం లోకి రావాలని, కట్ట మైసమ్మ అమ్మ వారి గుడిలో దర్శించుకుని, అమ్మ వారి సన్నిధిలో, పల్లా త్వరగా కోలుకోవాలని పూజలు చెయ్యడం జరిగింది, ఆ దేవ దేవతలు ఎమ్మెల్యే ను ఎల్లప్పుడూ చల్లగా చూడాలి, వారి ఆశయాలకు అనుగుణంగా వారి నీడలో మేము ఎల్లప్పుడూ నడవాలి, జనగామ ప్రజల అందరి పూజ ప్రార్థనల ఫలితంగా పల్లా త్వరగా కోలుకుని ఎల్లప్పుడూ వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు, ఇట్టి పూజ కార్యక్రమం లో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ నాగిళ్ళ తిరుపతిరెడ్డి, పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి ల ఫోరమ్ అధ్యక్షులు ఆకుల యాదగిరి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కమలాకర్ యాదవ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూల్ల ఆనందం, బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గూడ రవీందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు పోతుగంటి రవీందర్ గౌడ్, పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షులు మాచర్ల రఘు, మరియు ముఖ్య నాయకులు కిరణ్,గౌరీష్,సుజిత్, తదితరులు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల సమ్మేళనం...

ప్రజా గొంతుక: (హత్నూర)

హత్నూర మండలం దౌలతాబాద్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2004 -2005 ఆదివారం నాడు మల్కాపూర్ గ్రామ సమీపంలో గల వి ఎస్ ఆర్ గార్డెన్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ ఆత్మీయ విద్యార్థులు,స్నేహితులు20సంవత్సరాల తర్వాత ఒక్క దగ్గర కలసుకొని వారి వారి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని సంతోషంగా గడిపారు చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలువాలతో సన్మానించి మెమెంటో లతో సత్కరించారు.





# నర్సాపూర్ లోజాబ్ మేళాకార్యక్రమం

ఎస్బిఐ బ్యాంకులో ఉద్యోగం దక్కించుకున్న నాగ దీపిక. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 29:

నిరుద్యోగ యువతి యువకులకు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజు రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గంలో మొట్ట మొదటిసారి మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన కాశన కృష్ణ భార్య కాశన నాగ దీపిక ఎస్బిఐ బ్యాంకులో ఉద్యోగం దక్కించుకుంది.ఈ కార్యక్రమంలో మన ప్రియతమ నాయకుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, మండల సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా నాగదీపికను అభినందించడం జరిగింది.



# యూరియా తిని మేకలు మృతి

ప్రజా గొంతుక జూన్ 29 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండల పరిధి లో మంగపేట గ్రామానికి చెందిన వ్యక్తి వాడె ధారయ్య మేకలు పడకొండు యూరియా తిని ఆదివారం నాడు మృతి చెందాయి.ఓ రైతు ట్రాక్టర్ పై యూరియా బస్తా లోడు తీసుకెళ్తుండగా ఒక యూరియా బస్తా పడిపోవడంతో యూరియా రోడ్డు మీద పోయింది. దానిని తినడం వల్లే మేకలు మృత్యువాత పడ్డాయని స్థానిక రైతులు తెలియజేస్తున్నారు.మృతి చెందిన మేకల విలువ సుమారు లక్ష యాభై వేల రూపాయలు వరకు ఉంటుందని,రైతు ధారయ్య తనను ప్రభుత్వమే ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నాడు.

# అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెంకటేశ్వర కాలనీ(వెస్ట్ )హనుమాన్ టెంపుల్ వద్ద డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ జయంతి సందర్భంగా పర్యావరణ అభియాన్, అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జీ హెచ్ ఎమ్ సీ పార్క్ లో మొక్కలు నాటిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి ,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి,బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, సతీష్ చక్రవర్తి, ఫేజ్ 2 వెన్యూ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,రాఘవేంద్ర కాలనీ అధ్యక్షులు నారాయణ,శ్రీశైలం,మహేష్,ఓబయ్య,శంకర్,మారుతీ,సిద్ధిరాములు,రవీందర్,వీరారెడ్డి,నార్లక ంటి ప్రతాప్,రాజుకుమార్,గంగాధర్,అంజయ్య,సత్యనారాయణ,కిరణ్,బాలరాజు,నాగరాజు,సందీప్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,మహేష్ గౌడ్,మానస్,రోహిత్,ప్రణీత్,నిఖిల్,అరవింద్,పాపయ్య, అనురాధ,వర్మ,మహేష్,శ్రావణ్,ఈశ్వర్,శ్యామ్,శివ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 30 జూన్ 2025

# కోటవెంకటేశ్వర్లు సేవలుమరువలేనివి

డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ....ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారి గా పనిచేస్తూ ఉద్యోగ పదవీ విరమణ చేయుచున్న రామన్నపాలెం బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి కోట వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ ఫంక్షన్ మధిర లోని రెడ్డీ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ మనం ఉద్యోగం లోకి వచ్చిన రోజే మన రిటైర్మెంట్ తేదీ కూడా నిర్ణయించబడుతుంది ఈ మధ్యకాలంలో మనము ఏ విధమైన సేవలు అందించామో అదే మన చరిత్రగా ఉంటుంది. కోట వెంకటేశ్వర్లు ఏ స్థాయిలో ఉన్న విద్యార్థుల సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడ్డారని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పేపర్స్ మొత్తం వారం రోజుల్లోగా పూర్తి చేసి వారికి అందిస్తామని, రిటైర్మెంట్ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని చెప్పారు. కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ కోట వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగిగా మరియు వసతి గృహ సంక్షేమ అధికారిగా చాలా బాగా పనిచేశారని పిల్లలను కన్న బిడ్డల్లా చూసుకున్నారని వృత్తి ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కొత్త.వెంకటేశ్వరరావు మహబూబాబాద్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శివ భాస్కర్, టీఎన్జీవోస్ సత్తుపల్లి అధ్యక్షుడు సిహెచ్.కృష్ణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఎస్.వెంకట్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ ఆర్.నాగరాజు ఆఫీస్ సూపర్నెంట్ వెక్కిరాల శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ అస్లాం ఖాన్, వసతి గృహ సంక్షేమ అధికారులు, శరత్ బాబు, అంజి బాబు ధనలక్ష్మి ప్రభాకర్ సలీం వెంకటేశ్వర్లు మరియమ్మ జానీ బేగం రాజేశ్వరరావు నాగేశ్వరరావు నాగరాజు రమేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జులై 9 దేశ వ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులు

## విజయవంతం చేయాలి సిఐటియు పిలుపు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




రామకృష్ణాపూర్ ఆదివారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించినారు ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కోల్ వర్కర్ ఫెడరేషన్ ఆఫీస్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి వడ్లకొండ.ఐలయ్యలు హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల హక్కుల కోసం కోల్ వర్కర్స్ ఫెడరేషన్ ఇచ్చిన నిర్ణయం మేరకు జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బొగ్గుగాను కార్మికులు కూడా పాల్గొని విజయవంతం చేయాలన్న నిర్ణయం మేరకు కోల్ ఇండియా తో పాటు సింగరేణిలోనూ కార్మికులందరూ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, లేబర్ కోడుల వలన జరుగు నష్టాన్ని వివరించే బుక్ లేటును సిఐటియుగా ఆవిష్కరించడం జరిగింది. బిజెపి మోడి ప్రభుత్వం కోవిడ్ ను అడ్డుపెట్టుకొని కార్మికులు ప్రజలెవలు బయటకు రాని సమయంలో పార్లమెంటులో దొంగ చాటుగా కార్మికుల హక్కులను తీసివేసే విధంగా చట్టబద్ధతలేని లేబర్ కోడులను తీసుకువచ్చి ఆమోదం చేసుకున్నారని వాటిని అమలులోకి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. లేబర్ కోడులు అమలు కాకముందే మన పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ కర్ణాటకలతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో పని గంటలను పెంచే విధంగా కేబినెట్లను ఆమోదం చేసుకున్నారని భవిష్యత్తులో లేబర్ కోడులు అమలు అయితే పనిగంటలను పెంచి కార్మికులను కార్పొరేట్లకు కట్టు బానిసలు చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సంస్థ పరిరక్షణ కోసం కార్మిక సంఘాల మధ్య ఉన్న సిద్ధాంతాలను పక్కనపెట్టి కార్మికుల కోసం చట్టబద్ధమైన హక్కులను కాపాడుట కోసము అందరము ఏకమై జులై 9న సమ్మె చేయాలని నిర్ణయించినందున కార్మికులందరూ సమ్మెలో పాల్గొనే విజయవంతం చేయాలని మరియు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఆ రోజున ధర్నాలు నిరసన ర్యాలీలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో వేతన ఒప్పందాలు ఉండవని సమ్మె హక్కు సైతం లేకుండా చేయాలని చూస్తున్నారని ఈ విషయమై కార్మికులందరూ ఆలోచించాలని, సమ్మె బుక్ లెట్ ను ప్రతి ఒక్క కార్మికుడు చదివి జరుగుతున్న విషయాలు తెలుసుకోవాలని ఈ యాజమాన్యం సైతం కార్మికులకు చెప్పడానికి సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సెక్రటరీలు జడల ప్రవీణ్, బుద్ధ సురేష్, అంగడి రాజ్ కుమార్, పసునూటి శ్రీకాంత్, ధనిశెట్టి సురేష్, నాగవెల్లి శ్రీధర్, పంగ.మల్లేష్,తాజుద్దీన్, సయ్యద్ అమీన్ నామాని.సురేష్ లు పాల్గొన్నారు



# ఫారెస్ట్ అధికారులపై

## చర్యలు తీసుకోవాలి

సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్
ప్రజా గొంతుక జూన్ 29 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి:పోడు సాగుకు ఆటంకం కలిగిస్తున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు.ఆదివారం ములకలపల్లి మండల కేంద్రంలో పోడు సాగుదారుల సమావేశంలో మాట్లాడుతూ.గిరిజన ప్రాంతాలలో పోడు సాగు చేసుకునే హక్కు గిరిజనులకు ఉంటుందని అట్టి హక్కులకు భంగం కలిగిస్తూ పదే,పదే సాగుదారుల కు ఆటంకం కలిగిస్తూ,వారి పై దాడులకు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారులు అటవీ హక్కుల చట్టం గురించి పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు.పోడుభూమి సాగు చేస్తూ గ్రామసభ ఆమోదం పొందిన ప్రతి గిరిజన రైతుకు హక్కు కల్పించాలని చట్టం చెబుతుండగా ఫారెస్ట్ అధికారులు మాత్రం ఇవేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని,చట్టాలని దిక్కరిస్తున్నారని అన్నారు.ఇకనైనా పోడు సాగుదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా సాగుకు ఆటంకం కలిగించకుండా ఉండాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఊకంటి రవికుమార్,నాగబాబు,రమణ,చుక్కయ్య,లక్ష్మి,వెంకటమ్మ,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను

## అందజేసిన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్






మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లబ్ధిదారులు కర్నాటి ప్రభు తండ్రి అంజయ్యకి 60000 రూపాయల చెక్కు పన్నాల అంజిరెడ్డి కి 22500 రూపాయల చెక్కు అందజేయడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో ఎల్లంబావి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది రవికాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కంది జంగమ్మ భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం కొండల్,శివ భక్త మార్కండేయ దేవాలయం అధ్యక్షులు పాలాది భిక్షపతి,ఎల్లం బావి బూత్ కన్వీనర్ గంజి కృష్ణ, చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు సాయి సుందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్పునూరి లింగస్వామి గౌడ్, బాలం అండాలు,బాలం శంకరయ్య,పన్నాల మధుసూదన్ రెడ్డి, ఆనబత్తుల ఉపేందర్,గంజి కొండయ్య,బాలజంగయ్య ,తదితరులు పాల్గొన్నారని గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి వనం రాఘవేందర్ తెలియజేశారు.

# రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము

## లేకనే కేటీఆర్ పై దుష్ప్రచారం

కేటీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసేలా ఆందోళన పేపర్లు, టీవీల్లో పచ్చి అబద్ధాలు గ్రీన్ ఇండియా చాలెంజ్ హరిత సేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వి రాజ్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ....-ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు కథనాలు మహాటీవీ వార్తలు ప్రసారం చేస్తున్నదని ఆరోపించారు..-ఒక మీడియా ఛానల్,యూట్యూబ్ ఛానల్, నీచతి నీచమైన స్థాయికి దిగజారి, మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కుటుంబ సభ్యులపైన అసభ్యకరమైన, వ్యక్తిగత దాడులను ప్రసారం చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతు రాజకీయ అజెండాను ముందుకు తీసుకుని వెలుతుందన్నారు..ఆరు గ్యారెంటీల అమలు, 420 హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు.



# పలు కుటుంబాలను

## పరామర్శించిన ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక జూన్ 29 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

దమ్మపేట:మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.ముందుగా ముష్టిబండ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పు పుల్లారావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం అదే గ్రామంలో మరణించిన నందమూరి వీర్రాజు కుటుంబాన్ని పరామర్శించారు,గోపాలపురం గ్రామంలో గుండెపోటుతో మరణించిన పాశం రాంబాబు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహించేందుకు

## ప్రతిభా పురస్కారాల పంపిణీ

పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేత వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న పద్మశాలి ప్రముఖులకు ఘన సన్మానం22 మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం 350 మంది విద్యార్థులకు నోట్ బుక్స్,కాటన్ బ్యాగ్స్ పంపిణీ ప్రజా గొంతుక న్యూస్,(జూన్ 29)సూర్యాపేట:




పద్మశాలి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నట్లు గుమ్మడిదల తహశీల్దార్ మంచె పరమేశమ్, పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు పెండెం రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులంతా కష్టపడి చదివి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం 22మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతో పాటు 350మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాటన్ బ్యాగులను పంపిణీ చేశారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న తహశీల్దార్ మంచె పరమేశమ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ రాకేష్ చంద్ర మహేశ్వరం,విడెం వెంకటేశ్వర్లు,పెండెం వాణిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు యలగందుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పెండెం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి చలమల్ల వెంకటరమణ, కోశాధికారి డాక్టర్ పెండెం కృష్ణకుమార్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెండెం వెంకటరమణ,మానుపురి రాములు, రావిరాల మల్లయ్య, యలగందుల రామలింగయ్య, మానుపురి ప్రసాద్ కుమార్,పెండెం మహేష్ కుమార్, చిటిప్రోలు గిరిప్రసాద్,గుడితాల వెంకటేశ్వర్లు, పున్న వెంకన్న,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొయ్యలగూడెం 1989 90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఇండస్ట్రియల్ పార్కు నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి 40 మంది విద్యార్థులు విద్యార్థులు హాజరై తమ యొక్క బాల్య స్మృతులు నెమరు వేసుకున్నారు.సూరపల్లి శ్రీనివాస్ వర్క్ షాప్ లో నిండు భోజనాన్ని ఏర్పాటు చేసి అందరిని పేరుపేరునా పలకరించి అభినందనలు అందజేశారు మెట్టు రామచంద్రారెడ్డి, కన్వర్ట్ జంగారెడ్డి,తిరుమలగిరి శ్రీకాంత్,జక్కజంగారెడ్డి, పద్మ ,మంజుల దామోదర్ ,శేఖర్ రెడ్డి, కృష్ణయ్య,విజయ్ కుమార్, వీరేశం,పర్వీన్ సుల్తానా, రసూల్,వెంకటమ్మ, సత్యనారాయణ, నర్సిరెడ్డి ,మధుసూదన్, సర్వేశ్వర్,రాజు,నర్సిరెడ్డి, యాదయ్య,కొలను మధుసూదన్,బీబ్,పరమేశ్వర్ మాలమణి,కవిత, దామోదర్ తదితరులు 40 మంది హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

## అంతంపేట గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామంలో ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పర్యటించారు. ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇండ్లు రాని



అర్హులైన నిరుపేదలకు రెండో జాబితాలో ఇండ్లు ఇప్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు .గుడిసెలో నివసిస్తున్న రాములు ఇంటిని పరిశీలించి కట్టిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున ఇచ్చే 5 లక్షల రూపాయలు ఇల్లు పూర్తి అవ్వడానికి మిగిలిన ఆర్థిక సహాయం చేసి ఇంటిని నిలబెడతానని అన్నారు .గ్రామాలలో కరెంటు లూజు లైన్స్ గృహాల మీదుగా వెళు తున్న 11 కెవి కరెంటు లైన్ వెంటనే తొలగించాలని విద్యుత్ ఏఈని ఆదేశించారు. అంతంపేట నుండి దేవులతండా, రాజా తండాకు కొత్తగా నిర్మిస్తున్న రోడ్డును ఆయన పరిశీలించారు . అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో రాజకీయాలకు పార్టీలకు తావు లేదన్నారు .అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నేతకు జోహార్లు

తెలంగాణ మహిళ ఉద్యమ నాయకురాలు మరియు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ లావణ్య జగన్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. తెలంగాణ ఉద్యమ మహిళ నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ లావణ్య జగన్ మాట్లాడుతూ... సాయి చందు మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు.. పార్టీలో ఎక్కడ ప్రోగ్రాం లో పాల్గొన్న ముందుగా వచ్చేది జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ మొదలుపెట్టి తెలంగాణ సమాజానికి అంటరానితనం లేదు అని తన ఆట పాటల ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఒక గాయకుడిగా ఒక ప్రజా నాయకుడిగా ఎన్నో సేవలందించినటువంటి సాయి చందు కి ఘన నివాళి తెలంగాణ బిడ్డలు ఎప్పటికీ నిన్ను మరువలేరు అంటూ.. తెలంగాణ ఉద్యమ మహిళ నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ లావణ్య జగన్ తెలియజేశారు

జై తెలంగాణ జై జై తెలంగాణ

## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శిగా పెద్ది పెంటయ్య, కోశాధికారిగాకంచెసత్యనారాయణలుఎన్నికయ్యారు

ప్రజా గొంతుక /హైదరాబాద్/ జూన్ /29

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పదవులకు ఉత్సాహభరిత వాతావరణంలో సజావుగా, పారదర్శకంగా,ప్రశాంతంగా జరిగాయి.హైదరాబాద్ జలవిహార్ ప్రాంగణంలో ఆదివారం మున్నూరుకాపు సంఘం అత్యున్నత నిర్ణాయక మండలి అయిన అపెక్స్ కౌన్సిల్ ఆధ్వర్యాన నియమింపబడిన కమిషన్ ఈ ఎన్నికలను ప్రజాస్వామిక పద్ధతిలో, అందరికి ఆమోదయోగ్యంగా జరిపించడం జరిగింది.ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది పెంటయ్య పటేల్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా కంచె సత్యనారాయణ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.ఎన్నికల ప్రధానాధికారిగా ఐపీఎస్ మాజీ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణ,ఆయనతో పాటు ఐఆర్ఎస్ రిటైర్డ్ అధికారి మంగపతిబాబు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్రబాబు,న్యాయ సలహాదారులు సీనియర్ అడ్వకేట్లు ఊసా రఘు, లవంగాల అనిల్ వ్యవహరించారు.సంఘం అధ్యక్షులుగా పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శిగా పెంటయ్య, కోశాధికారి సత్యనారాయణల చేత ఎన్నికల ప్రధానాధికారి లక్ష్మీనారాయణ ప్రమాణం చేయించి,పత్రాలు అందజేశారు.సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులుగా వేణుగోపాల్ పటేల్, డాక్టర్ జే.ఏన్.వెంకట్ పటేల్,చల్లా హరిశంకర్ పటేల్,మహిళా విభాగం అధ్యక్షురాలుగా బండి పద్మక్క పటేల్ ను అపెక్స్ కౌన్సిల్ నియమించి, వారికి పత్రాలు అందజేయడం జరిగింది.ఎన్నికైన, నియమితులైన వారిని పలువురు శాలువాలతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




చౌటుప్పల్ మండలం కేంద్రంలో ఆదివారం రోజున విశాల భారతి హై స్కూల్ నందు 2014 -15 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 2014 -15 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు వారి యొక్క ఆత్మీయ పలకరింపు అందరిని కలుపుకొని వారి యొక్క మధురస్మృతులను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కోడెల ఆంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు నాగు నాయక్,నజియా,వెంకటయ్య, సున్నిత ,మనోహర్రావు విద్యార్థులు చంద్రకాంత్, శ్రీకాంత్ ,కార్తీక్ ,సాయి, ప్రియ, ప్రవళిక,రేవతి,గీత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం

గండీడ్ జూన్ 29 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుంది అని విడతలవారీగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరే విధంగా గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, రాములు,బాలకిష్టయ్య,చెన్నారెడ్డి, తిరుపతయ్య,వెంకన్న గౌడ్, భగవంతు రెడ్డి,రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## సమావేశాలకు..హాజరవ్వాలి

ప్రజా గొంతుక /పాపన్నపేట జూన్ 29

గ్రామాలలో విశ్వహిందూ పరిషత్,భజరంగ్ దళ్,హిందూవాహిని,దుర్గావాహిని,మాతృ శక్తి సంఘ్ కమిటీ లు ఏర్పాటు చేయాలని మెదక్ జిల్లా వి.హెచ్.పి జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల ప్రతాప్ వ్యాఖ్యానించారు.ఆదివారం కుర్తివాడ హనుమాన్ ఆలయంలో విభాగ్ సమావేశం ఏర్పాటు చేశారు.ప్రఖండ కమిటీ సభ్యులు జిల్లా సమావేశాలకు హాజరవ్వాలని,సామూహిక హనుమాన్ చాలీసా పాటించాలని వారికీ చెప్పారు.మెదక్ జిల్లా బజరంగ్దళ్,విద్యార్థి ప్రముఖ్ బోలకృష్ణ,మల్లేశం,మాధవ్, శివ,అనిల్,శివకుమార్,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరీగా..వనదుర్గా దేవి

ప్రజాగొంతుక/ పాపన్నపేట,జూన్ 29



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. ఆషాఢ మాసం తొలి ఆదివారం అమ్మవారినీ వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. దుర్గా భవాని మాత భక్తులకు శాకంబరీ మాతాగా దర్శనమిచ్చారు.భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## జగములేలే జగన్నాథ రథయాత్ర,

-ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జూన్ 29,



పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం మండల్ పరిధిలో గల బీహెచ్ఈఎల్ ఎంఐజి కాలనీలోని రామాలయం టెంపుల్ లో ఈరోజు శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా 111, డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు, సింధు ఆదర్శ్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి జగన్నాథ రథయాత్ర ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి 111 డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమాచారి, సంపత్ గౌడ్, ఆలయ కమిటీ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి జగన్నాథ స్వామి యొక్క రథయా త్రని ఎం ఐ జి వీధులలో ఊరేగింపు (తిప్పి) చేసి పునీతులమైనాము అని భక్తులు తెలిపినారు, స్వామి వారి యొక్క ఆశీస్సులు అందరి మీద ఉండాలని ఆలయ కమిటీ తెలిపారు,

## ఏడుపాయలలో కారు బోల్తా

యువతి మృతి..తండ్రి ఫిర్యాదు ప్రజాగొంతుక /పాపన్నపేట, జూన్ 29





కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఓ మైనర్ యువతి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు..హైద్రాబాద్ లోని బేగంపేటకు చెందిన కొత్తూరి ప్రతిమా (17) ఇంటర్ పూర్తి చేసింది.గత కొంతకాలంగా ఫతేనగర్ ప్రాంతానికి చెందిన గొల్ల చింటూ (17) అనే మైనర్ యువకుడు ప్రతిమను ప్రేమిస్తున్నానని వేధిస్తున్నాడు.ఈ విషయంలో ఇది వరకు రెండు మూడుసార్లు ప్రతిమ కుటుంబీకులు అతన్ని మందలించారు.అయినా తీరు మారలేదు. ఈక్రమంలో శనివారం ప్రతిమ ఇంట్లో వారికి చెప్పకుండా ఇంట్లో నుండి బయటకు వెళ్లింది.చింటూతో పాటు అతని స్నేహితులు మనోహర్,శివకుమార్ లు కలిసి శనివారం రాత్రి ఏడుపాయలకు ఇన్నోవా కారులో బయలుదేరారు.చింటూ కారు నడుపుతుండగా ప్రతిమతో పాటు మిగిలిన వారు వెనక కూర్చున్నారు.రాత్రి సమయంలో ఏడుపాయలకు చేరుకున్నారు.అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఆకలి వేస్తుందని భోజనం చేయడానికి పోతం శెట్టిపల్లి వైపు వెళ్తుండగా బస్టాండు సమీపంలోకి రాగానే కారు అతివేగంతో డివైడర్ ను ఢీ కొట్టడంతో పల్టీలు కొట్టి బోల్తా పడింది.అటుగా వెళ్లిన వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం క్షతగాత్రులను 108 లో ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి ప్రతిమ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.చింటూ,మనోహర్, శివకుమార్ లకు స్వల్పగాయాలయ్యాయి.ఇంట్లో తెలియకుండా తన కూతురిని తీసుకువచ్చి ఆమె మృతికి కారణమైన మైనర్ గొల్ల చింటూపై చర్యలు తీసుకోవాలని ప్రతిమ తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## మహా న్యూస్ టీవీ ఛానల్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య

టి డబ్ల్యూ జే జిల్లా ఉపాధ్యక్షులు బాలే శివప్రసాద్ ఖండించారు

ప్రజా గొంతుక ప్రతినిధి// కాల్వ శ్రీరాంపూర్



హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మహా న్యూస్ టీవీ ఛానల్ కార్యాలయం పై శనివారం కొందరు దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని టి యు డబ్ల్యూ జె జిల్లా ఉపాధ్యక్షులు బాలే శివప్రసాద్ ఖండించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమర్ధనీయం కాదని కార్యాలయం బయట నిలిపిన రెండు కార్లను ధ్వంసం చేయడం తలుపులు పగలగొట్టి దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించడం కంప్యూటర్లు కుర్చీలను చిందరవందర చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని పేర్కొన్నారు. అడ్డుకోబోయిన ఉద్యోగులను తోసి చానల్ సిఎండి వంశీ ఆచూకీ చెప్పాలని భయపెట్టి ఆందోళన చేయడం సిగ్గుచేటు అన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియాపై ఎవరు దాడి చేసిన ఉపేక్షించేది లేదని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఈ ప్రాంతం ఎడారి అయ్యేదాకా చూస్తారా....

### చెరువులు,కుంటలు వెంటనే నింపాలి

సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిండుకుండల చెరువులు నిండి కళకళలాడే గ్రామాలు నీళ్లు లేక ఏడారి అయ్యేదాకా చూస్తారా అని సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు ఓ ప్రకటన ద్వారా మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో బచ్చన్నపేట మండలంలో ఏనాడు నీటి కొరత ఏర్పడలేదు అని, బిఆర్ఎస్ ప్రభుత్వం ముందస్తుగా చెరువులను గోదారి జలాలతో నింపడంతో రైతులు పంటలను సమృద్ధిగా పండించే వారు అన్నారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువులు నింప లేకపోతున్నారని, దీని ద్వారా రైతులకు నీటి కొరత ఏర్పడి వ్యవసాయం మీద తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. గతంలో నీళ్లు విడుదల చేయక వరి పంట పండించే రైతులకు భారీ నష్టం జరిగిందని అన్నారు. ఇరిగేషన్ డి ఈ, ఏ ఈ, మంగీలాల్ బచ్చన్నపేట మండలానికి నీటిని విడుదల చేయమని ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చెరువులు, కుంటలను వెంటనే నింపి రైతులకు నీటిని అందించాలని కోరారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులను అందజేశాం..






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్లో మండలంలోని పలు గ్రామాలకు సంబందించిన నూతన రేషన్ కార్డులు 235 మంది లబ్ధిదారులు మరియు 27 మంది లబ్ధిదారులకు ? 27,03,132 /- రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మరియు 52 మంది లబ్ధిదారులకు ? 19,70,500/-రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా జిలకుంట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై పేద కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు అలాగే రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధీరజ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ మండల అధికారులు కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్, ఆళ్ల సుమన్ రెడ్డి, రెడ్డి రజినీకాంత్, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్, చింతరెడ్డి విజేందర్ రెడ్డి, పిట్టల రవి, చికట్ల మండయ్య, గుండేటి మధు, నాగపూరి రవి, పుప్పాల శెంకర్, చొప్పరి రాజయ్య, బైరి రవి గౌడ్, అంకం రమేష్, నిర్ల శ్రీనివాస్, సిరిశెట్టి రాహుల్, అంబాలా కొమురయ్య, బొంగేని శ్రీనివాస్,డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

ప్రజా గొంతుక జూన్ 29 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండలం వెలకంవారి గుంపు గ్రామ శివారులో పోలీసులు పేకాట స్థావరాలపై అకస్మిక దాడులు నిర్వహించారు.చట్టవిరుద్ధంగా పేకాట ఆడుతున్న వ్యక్తులను నమ్మదగిన సమాచారం మేరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.ఈ దాడుల్లో మొత్తం 12 మంది వ్యక్తులు పోలీసుల చేతిలో చిక్కగా,వారివద్ద నుంచి ఐదు మోటార్ సైకిల్లు,రూ.35,000 నగదు స్వాధీనం చేసుకున్నారు.స్థానికంగా అందిన సమాచారం ప్రకారం,పోలీసులు 12 మంది నీ అదుపులోకి తీసుకున్నామని స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు కనగర్తి పాఠశాల విద్యార్థులు..



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి చెందిన ముద్దమల్ల అజయ్ యు- 14 బాలుర విభాగం ట్రయా తలాన్ లో గోల్డ్ మెడల్, సిద్ధి వినాయక్ సిల్వర్ మెడల్, యు- 14 బాలికల విభాగం లో అనవేన అర్చన ట్రయా తలాన్ గోల్డ్ మెడల్, యు- 12 బాలిక విభాగం లో దామ జయశ్రీ 60మీ, కిడ్స్ జావెలిన్ లో గోల్డ్ మెడల్స్, యు- 12 బాలుర విభాగం లో నైతం శశాంత్ కిడ్స్ జావెలిన్ ,60మీ రన్ లో సిల్వర్ మెడల్స్ తో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికయ్యారని ఓదెల ఎంఈఓ వై. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర కి ఎంపిక ఐన విద్యార్థులకు కనగర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## అనారోగ్య బాధితురాలికి యువజన కాంగ్రెస్ నాయకుడి సాయం..



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పొత్కపల్లి గ్రామానికి చెందిన గంగారపు రాజమ్మ ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కు గురి కావడంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారింది. వైద్య చికిత్స నిమిత్తం ఆమెను హాస్పిటల్ లో చేర్చగా ఆక్సిజన్ తప్పని సరిగా ఉపయోగించాలని చెప్పారు. అయితే బాధితురాలి ఆర్థికస్థితి సరిగా లేనందున రాజమ్మను ఇంటికి తీసుకవచ్చారు. ఆమె నిరుపేద దీనస్థితికి చలించిపోయిన ఓదెల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిసేటి రాహుల్ గౌడ్ తన సొంత ఖర్చుతో ఆక్సిజన్ యంత్రాన్ని కొనివ్వడం జరిగింది. రాహుల్ గౌడ్ దాతృత్వానికి రాజమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువజన నాయకుడు రాహుల్ గౌడ్ మాట్లాడుతూ.. తన శక్తి మేరకు బాధితురాలికి వైద్య సహాయం అందజేశానని ప్రభుత్వపరంగా అవకాశాలుంటే రాజమ్మకు మెరుగైన వైద్య సహాయం అందజేయ గలమని తెలిపారు.



## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఏసిపి గజ్జి కృష్ణ


ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ కుటుంబ సమేతంగా ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి వారిని ఆదివారం దర్శించుకున్నారు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి, సదయ్య, ప్రధాన అర్చకులు ధూపం వీరభద్రయ్య పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు, అనంతరం అలయ ఈవో సదయ్య శాలువాతో ఘనంగా సన్మానించి స్వామి వారి ప్రతిమ ను అందించారు. ఆలయ సిబ్బంది ముద్దసాని కుమారస్వామి తదితరులు ఉన్నారు . భక్తులతో కిటకిటలాడిన ఓదెల మల్లన్న జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కు ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో సదయ్య మంచినీటి సౌకర్యం చలవ పందిళ్లు తో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు గుడి ముందర పట్నం వేసి బోనాలు చెల్లించుకున్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన నిలిగొండ సత్తయ్య కుటుంబాని సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ పోతుల రాములు యాదవ్ పరామర్శించి, ఆర్థిక సహాయం గా 5000 రూపాయలు అందించారు. వీరి వెంట గ్రామస్తులు. రేణిగుంట సత్యనారాయణ. వస్పరి నరసింహులు. కోక్కల కొండా లింగయ్య. కోక్కల కొండ సిద్దయ్య. శ్రీపతి అనిల్ కుమార్. తదితరులుపాల్గొనడం జరిగింది.

## గబ్బర్ సింగ్ నటుడు మృతి...



ప్రజా గొంతుక (నర్సాపూర్) అనారోగ్యంతో గబ్బర్సింగ్ సినిమాలో విలన్ గా నటించిన నటుడు మృతి చెందాడు నర్సాపూర్ పురపాలక సంఘం లోని హన్మంతాపూర్ గ్రామానికి చెందిన నిరుడి వీరేశం (40) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు కాగా వీరేష్ కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ నగరం లో నివాసముంటూ పలు సినిమాల్లో చిన్న చిన్న వేషాలు వేసే వాడు ముఖ్యంగా ఆయన గబ్బర్సింగ్ సినిమాలో విలన్ గుంపులో ఒకరిగా నటించి మంచి పేరు తెచ్చుకున్నారు.రెబల్,అరవింద సమేత,తడాఖా ,చెన్నై ఎక్స్ప్రెస్ వంటి పలు సినిమాల్లో విలన్ గా వేషాలు వేశాడు.అలాగే కొన్ని సీరియల్స్ లో కూడా నటించి మంచి పేరు సంపాదించాడు.గత కొంత కాలంగా వీరెష్ అనారోగ్యానికి గురై పేరాలసిస్ వ్యాధితో బాధపడుతు స్వగ్రామమైన హన్మంతా పూర్ గ్రామంలోనే అంటున్నారు.అనారోగ్యం తో ఆదివారం నాడు కన్ను ముషాడు. వీరష్ కు భార్య శిరీష ఉన్నారు . వేరేష్ మృతి తో హన్మంతపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎమ్మెల్యే గాంధీని కలిసిన వడియారాజులు సొసైటీ సభ్యులు



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 29 (ప్రజా గొంతుక) :కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీకి చెందిన వడియరాజులు సొసైటీ సంఘానికి ఇటీవలే ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాంధీ గారు నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, “సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలి. మీ నివాస ప్రాంతమైన కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు నా పూర్తిస్థాయి సహకారం అందిస్తాను,” అని హామీ ఇచ్చారు. ఏ చిన్న సమస్య ఉన్నా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. నూతన కార్యవర్గం సమిష్టిగా పని చేస్తూ సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వడియరాజులు సొసైటీ అధ్యక్షుడు దుర్గారావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి కొండలరావు, సంయుక్త కార్యదర్శి మధు, ఖజానాదారు శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బాలాజీ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సంఘం అభివృద్ధికి నాయకత్వం వహిస్తున్న కార్యవర్గానికి స్థానికంగా మంచి మద్దతు లభిస్తుందని స్థానికులు పేర్కొన్నారు.

## గుట్కా రవాణా వ్యాపారి అరెస్ట్..

### దాదాపు రెండు లక్షల గుట్కా, అంబర్ లభ్యం...



మహబూబాబాద్ నుండే నర్సంపేటకు రవాణా అని చెప్పిన నర్సంపేట పోలీస్ లు...!!

మహబూబాబాద్ నుండి నర్సంపేట కి ఒక ఓమ్ని వాన్ లో ప్రభుత్వ నిషేధిత గుట్కా అంబర్ లు తీసుకుని వస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు నర్సంపేట సిఐ రఘుపతిరెడ్డి, ఎస్ఐ రవికుమార్, సిబ్బంది మహబూబాబాద్ రోడ్డు సర్వపురం బంక్ వద్ద అట్టి ఓమ్ని వాన్ నీ పట్టుకున్నారు.. అట్టి వాహనంలో దాదాపు 2,00,000/- విలువ చేసే ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తి పేరు ముత్తినేని వీరన్న, కమలాపురం గ్రామం, నర్సంపేట మండలంకు చెందిన వారు... వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసారు..